సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 02 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 154
పేజీలు: 08 | వెల: రూ.2:00


## మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా మేఘా సుధా రెడ్డి

మిస్ వరల్డ్ పోటీలు ఫైనల్‌కు వచ్చిన సమయంలో హైదరాబాద్‌లోని హై ప్రొఫైల్ వర్గాల్లో ఎక్కడా లేనంత సందడి కనిపిస్తోంది. ధనవంతులు, ఫ్యాషన్ ప్రియులు అంతా హైటెక్స్ లోనే కొలువుదీరారు. అందరిలోనూ ప్రత్యేకంగా మేఘా సుధారెడ్డి నిలిచారు. ఆమెను మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ గా నియమించారు. ఈ నియామకం సందర్భంగా జ్ఞాపికను మిస్ వరల్డ్ సిఈఓ జూలియా మోర్లీ అందించారు. తనను నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని సుధారెడ్డి అన్నారు. అద్భుతమైన ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వానికి, టూరిజం శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.మేఘా సుధారెడ్డికి ఫ్యాషన్ పై ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. మిస్ వరల్డ్ పోటీల విషయంలో ఆమె పెద్ద ఎత్తున ఖర్చు పెట్టి కొన్ని కార్యక్రమాలనూ నిర్వహించారు. తన ఇంట్లో 'బ్యూటీ విత్ ఏ పర్పస్' గాలా విందు కూడా ఇచ్చారు. ఈ విందుకు దేశంలోని రాజ కుటుంబాల ప్రతినిధులు హాజరయ్యారు. చాలా హై రేంజ్ లో ఈ పార్టీ జరిగింది. అలాగే ముఖ్యమైన



కార్యక్రమాలకూ స్పాన్సర్ షిప్ ఇచ్చారు. అందుకే గ్లోబల్ అంబాసిడర్ గా నియమించారు. గతంలో అమెరికాలో జరిగే మెట్ గాలా వేడుకల్లోనూ సీటు రిజర్వ్ చేసుకుని వెళ్లారు. ఆమె కోసం మేఘా కృష్ణారెడ్డి ప్రత్యేకమైన ఫ్యాషన్ కార్యక్రమాలకు స్పాన్సర్ చేస్తూంటారని ప్రచారం జరుగుతూ ఉంటుంది. మొత్తంగా మిస్ వరల్డ్ పోటీల విషయంలో మేఘా కృష్ణారెడ్డి కి ఖర్చు కాస్త ఎక్కువే అయిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయనకు భార్యపై ఉన్న ప్రేమ ముందు ఈ ఖర్చు తక్కువేనని కొంత మంది అంటున్నారు.




## సంపాదకీయం

### పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి

దశంలో కుల రాజకీయాలు మళ్లీ ఊపందుకున్నాయి. కులాల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నది మాత్రరం..అగ్రకులాల వారే. ఇతర కులాల వారికి ఓ బొక్కేసి...వారిపేరు చెప్పి అధికారం చెలాయిస్తున్నారు. అంతే తప్ప వారికి రాజ్యాధికారం మాత్రం అప్పగించడం లేదు. ఎస్సీ,ఎస్టీలకు అధికారం చెలాయించే పదవులు లేనేలేవు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నా... ఆ పదవి ఓ ఉత్సవ విగ్రహం లాంటిదే. పార్టీ అధ్యక్ష పదవులు మొదలు సిఎంలు, ప్రధానులు, ఇలా అంతా అగ్రకులాల పెత్తనమే నడుస్తోంది. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్ చేసుకుని రాజకీయాలు చేస్తూ..అధికార పెత్తనం చెలాయిస్తూ దేశాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టకుండా అడ్డుకుంటున్నారు. కులాల కుంపట్లు రగిల్చి సాధించేదేమీ లేదు. అవతల అన్ని దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం మాత్రం కులాలు, వర్గాలు అంటూ కొట్టుకు చస్తున్నాం. దీనికితోడు సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయాలు సాగుతున్నాయి. విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. దేశంలో అనేక తప్పిదాలకు కారణమైన కాంగ్రెస్ ఇప్పుడు ఎదుటి పార్టీని విమర్శిస్తూ అధికరాం కోసం అర్రులు చాస్తోంది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించడం దారుణం కాక మరోటి కాదు. గతంలో సర్జికల్ స్ట్రయిక్స్‌ను సైతం విమర్శించారు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కుదరదు. దమ్ముంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీకరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం వారి దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని కాంగ్రెస్, వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఇందుకు మొన్నటి పహల్గామ్ దాడి తరవాత ముస్లిం టెర్రరిజాన్ని గట్టిగా కడిగి పారేయడంలో రాజకీయ పార్టీలు వెనకంజ వేశాయి. అందుకే ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని.. అంటున్న వారు ఇస్లామిక్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటపడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు. కులమతాలను పక్కన పెట్టి పేదల ఆర్థిక అభివృద్ధికి ముందుకు సాగాలి. పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. అప్పుడే దేశం బాగుడపుతుంది.

## త్వరలో రాజీవ్ యువ వికాసం

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

కాగా ఈ ఏడాది రూ.6000 కోట్లతో మొత్తంగా ఐదు లక్షల మందికి ఈ స్కీం అమలు కానుంది. ఆ తర్వాత దశలో రూ.4 లక్షల వరకు కూడా రుణాలు మంజూరు చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం యువతకు నైపుణ్య అభివృద్ధి చేయడం. విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం. ఉపాధి రంగంలో పోటీకి తగిన శిక్ష. దీంతో పాటు స్వయంగా వ్యాపారాలు ప్రారంభించడం. ప్రధానంగా ఈ పథకం ద్వారా సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించవచ్చు. యువకుడి భవిష్యత్తు నిర్మాణానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. నిరుద్యోగ సమస్యకు రాజీవ్ యువ వికాసం పథకం ఒక పరిష్కారం అని కూడా చెప్పవచ్చు. ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు చెందిన యువత అర్హులు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు ఈ పథకానికి అర్హులు. తెలంగాణ శాశ్వత నివాసి అయి ఉండాలి. 2025 మార్చి 15వ తేదీ నుంచి రాజీవ్ యువ వికాసం పథకం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఆన్‌లైన్ లో ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. ఈ నేపథ్యంలో వీరందరి పత్రాలను స్క్రూటినీ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తోంది.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.50,000, రూ.లక్ష వరకు రుణాలను మంజూరు చేస్తుంది. మొదటి విడతలో రూ.50,000 రూ.లక్ష రుణాలను మంజూరు చేస్తుంది. అర్హులైన వారిని ఎంపిక చేసి రేపు మంజూరు పత్రాలను విడుదల చేస్తారు. ఆ తర్వాత రూ.4 లక్షల వరకు రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారిని రుణాల మంజూరుకు సన్నద్ధం అవుతుంది. రాజీవ్ యువ వికాసం పథకానికి 80 శాతానికి పైగా రూ.4 లక్షల రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు.

### ఈనెల 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు?!

మొదటిపేజీ తరువాయి..




ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్‌రావు విచారణకు హాజరుకావడానికి సిద్ధమయ్యారు.దాదాపు 14 నెలలుగా అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావు, ఈనెల 5వ తేదీన విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందం సిట్‌కు తెలియజేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానని, ఎటువంటి సమాచారమైనా వెల్లడిస్తానని సుప్రీంకోర్టుకు ఆయన అండర్ టేకింగ్ లెటర్ రాసినట్లు తెలుస్తోంది. దీంతో వన్ టైం ఎంట్రీ పాస్‌పోర్ట్ అందిన మూడు రోజుల్లోపు దేశానికి రావాలని సుప్రీంకోర్టు ఆయనను ఆదేశించింది.ప్రభాకర్ రావు ను విచారణ చేస్తే ఈ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే. విచారణలు జరుగుతున్నప్పటికీ, ప్రభాకర్ రావు పాత్ర అత్యంత కీలకమైనదని దర్యాప్తు బృందం అనుమానం వ్యక్తం చేసింది. ప్రభాకర్‌రావును విచారిస్తే ఇంకా ఎవరెవరి పేర్లు వెలుగులోకిస్తాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## 11 మందికి శౌర్య పతకాలు

మొదటిపేజీ తరువాయి..

సేవా పతకాలపై హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుశాఖలోని గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన 9 మందిని శౌర్య పతకం వరించింది. 16 మంది పోలీసులకు మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది పోలీసులకు కఠిన సేవా పతకం, 461 మందికి సేవా పతకం ప్రదానం చేయనున్నారు. విజిలెన్స్ అండ్




ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా పథకం, ఐదుగురికి సేవా పతకాలు లభించాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖ లో ఇద్దరికి శౌర్య పతకం రాగా, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పథకాలు, 14 మందికి సేవా పతకాలు ప్రకటించారు. ఇక అవినీతి నిరోధక శాఖ లో ఒకరికి మహోన్నత సేవా పథకం, నలుగురికి ఉన్నత సేవా పథకం రాగా, మరో 17 మందిని సేవా పతకాలు వరించాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా పథకం రాగా, ముగ్గురికి ఉత్తమ సేవా పథకాలు, 15 మందికి సేవా పతకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

## భీకర దాడులు..

మొదటిపేజీ తరువాయి..

సుమారు 40కి పైగా రష్యా విమానాలు ధ్వంసమయ్యాయని, వీటిలో అత్యాధునిక టీయూ-95, టీయూ-22ఎం3 బాంబర్లు, ఒక ఏ-50 నిఘా విమానం కూడా ఉన్నాయని ఉక్రెయిన్ మీడియా వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, యుద్ధంలో ఉక్రెయిన్ జరిపిన అత్యంత విధ్వంసకర డ్రోన్ దాడిగా ఇది చరిత్రలో నిలిచిపోతుంది, మాస్కోకు ఇది గణనీయమైన ఎదురుదెబ్బ అవుతుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సైబీరియాలోని ఇర్కుట్స్క్ ప్రాంతంలోని స్రిద్ని గ్రామంలో తమ సైనిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగిన విషయాన్ని ఆ ప్రాంత రష్యా గవర్నర్ స్వయంగా ధృవీకరించడం గమనార్హం. యుద్ధ క్షేత్రాలకు అత్యంత దూరంలో, రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ శత్రువుల బాంబర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిగిందని తెలుస్తోంది. సరకు రవాణా ట్రక్కులపై అమర్చిన మొబైల్ చెక్క షెడ్లలో డ్రోన్‌లను దాచిపెట్టి, నిర్ణీత సమయాల్లో ట్రక్కుల పైకప్పులను రిమోట్‌గా తెరిచి, డ్రోన్‌లను ప్రయోగించినట్లు సమాచారం. రష్యా వద్ద ఉన్నంత విస్తృతమైన క్షిపణి నిల్వలు లేని ఉక్రెయిన్, వ్యూహాత్మకంగా డ్రోన్లనే ప్రధాన ఆయుధంగా మలుచుకుంటోంది.ఇదిలా ఉండగా, ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు జరగాల్సి ఉంది.

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అవినీతి, కుటుంబ పార్టీలు

మొదటిపేజీ తరువాయి..

అందించారన్నారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పదాదికారుల సమావేశం అనంతరం మాట్లాడుతూ.. మోదీ పదకొండేళ్ల పాలనపై వివరాలను ప్రతీ ఇంటికి, గ్రామాలలోని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ హయాంలో కేంద్రం 32 శాతం నిధులను ఇచ్చేవారు. ప్రస్తుతం 42 శాతానికి పెంచి రాష్ట్రాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని విశ్వాసం, నమ్మకం, కమిట్మెంట్ కొనసాగిస్తున్నామన్నారు. జీఎస్టీ ద్వారా అవినీతి లేకుండా సమర్ధవంతమైన పన్నుల విధానాన్ని రూపొందించారు. దేశంలో హైదరాబాద్ తో సహా ఉగ్రవాద దాడులు జరిగేవన్నారు. గత 11 ఏళ్లలో ఒక్క ఉగ్రవాద దాడి జరగకుండా కాపాడారన్నారు. మోదీ నేతృత్వంలో పాక్ ఐఎస్ ఐ నెట్ వర్క్ ను ధ్వంసం చేసిన తీరును చూస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించామో చెప్పుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పఠాన్ కోట్ లో సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్, మూడోసారి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ లోకి చొచ్చుకెళ్లామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడుల్లో పౌరులు, సైనికులు 42వేల మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.యూపీఏ హయాంలో హైదరాబాద్ గోకుల్ చాట్, లుంబినీ పార్కు, దిల్ సుఖ్ నగర్, దేశంలోని వందలాది ఉగ్రదాడులు జరిగేవన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ప్రతిస్పందనగా ఉగ్రవాదులను మట్టుబెట్టి, స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. ఒక్కరిని చంపితే వందమందిని చంపుతామని గట్టి సందేశాన్ని ఇచ్చామన్నారు. దేశంలో నూతన రైళ్లు, 1300 రైల్వే స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్న ఘనత బీజేపీ, ఎన్డీయే, ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. తెలంగాణలో కూడా బీజేపీని విమర్శిస్తున్న వారు 40 స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్నామని తెలుసుకోవాలని చెప్పారు.


## భారతీయ స్టేట్ బ్యాంక్

బి.సి.యం. రోడ్, అశ్వారావుపేట బ్రాంచ్ (20953), అశ్వారావుపేట
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. E-mail: sbi.20953@sbi.co.in

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బి.సి.యం. రోడ్, అశ్వారావుపేట బ్రాంచ్ (20953) అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద జారీచేసిన నోటీస్ కు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తులను స్వాధీన పరచుకున్నారు. దిగువ ఋణ ఖాతాకు చెందిన ఆస్తులను **ఎలా ఉన్నది అలా ప్రాతిపదికన మరియు అక్కడ ఏది ఉంటే అదే ప్రాతిపదిక** పై ఆస్తిని (SARFAESI చట్టం 2002 క్రింద) ఈ-వేలం పద్ధతిలో ఆస్తిని విక్రయించుట ద్వారా బ్యాంక్ బకాయి రాబట్టవలెనని దిగువ సంతకందారు ప్రతిపాదించుచున్నారు.

1) **ఋణగ్రహీత పేరు: శ్రీ చందా మరళీకృష్ణ, తండ్రి: శ్రీ ముత్తయ్య** ఇం.నెం. 1-132 మద్దిరావమ్మ గుడి దగ్గర, చింతల బజార్, అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
2) **ఋణ ఖాతా నెంబర్లు:** 62494249101, 41593037948.
3) **హామీదారులు : శ్రీ చందా ముత్తయ్య, తండ్రి: మంగయ్య.**
4) **ఆస్థి విక్రయించి వసూలు చేయవలసిన సొమ్ము:** ది. 20-12-2024 నాటికి రూ॥ 9,80,355/- [(i) హోమ్ లోన్ మొత్తం రూ.9,07,245/- (ii) హోమ్ టాపప్ లోన్ మొత్తం రూ. 73,110/- మరియు ఇతర ఖర్చులు.
5) డిమాండ్ నోటీస్ తేది: 27-12-2024.
6) **ఆస్తి షెడ్యూలు పత్రాల ప్రకారం:** **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అశ్వారావుపేట గ్రామ పంచాయితీ, సర్వే నెం. 1295/E**, ఇం.నెం. 7-25/F4, వరసిద్ధి రెసిడెన్సీ, మొదటి అంతస్తులో 900.00 చ॥అ॥ ప్లింత్ ఏరియా, **శ్రీ చందా మురళీ కృష్ణ, తండ్రి : ముత్తయ్య** పేరు మీదగల RCC Roof రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 104. దీనికి గల హద్దులు. **తూర్పు:** కారిడార్, పడమర: కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం, **దక్షిణం:** కారిడార్.
7) **రిజర్వు ధర:** రూ.16,34,000/- (అక్షరాల పదహారు లక్షల ముప్పై నాలుగు వేలు మాత్రమే)
8) **ధరావత్తు:** రూ.1,63,400/- (అక్షరాల ఒక లక్ష అరవై మూడువేల నాలుగువందలు మాత్రమే)
9) **ఈ-వేలం తేది: 18-06-2025** ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 12 గం॥ల వరకు.
10) **చెల్లింపులు:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బి.సి.యం. రోడ్, అశ్వారావుపేట బ్రాంచ్ (20953) అశ్వారావుపేట పై డి.డి. ని చెల్లించగలరు.
11) **బిడ్ పెంపుదల:** రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు మాత్రమే)
**(ప్రతి 5 నిమిషాల గరిష్ఠంగా అపరిమిత పొడిగింపుకు లోబడి)**

**నియమ నిబంధనలు**

1) ఆసక్తిగల బిడ్డర్లు దయచేసి ఆస్తిని తనిఖీ చేయుటకు మరియు **e**-వేలం యొక్క ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బి.సి.యం.రోడ్, అశ్వారావుపేట బ్రాంచ్ (20953) అశ్వారావుపేట.** సెల్ నెం. 9381287255, 8919271398, 7036889769ను సంప్రదించగలరు.

**గమనిక:** ఒకవేల పైన పేర్కొనబడిన ఈ-వేలం తేది నాటికి బకాయిలు చెల్లించకపోతే ఋణాల యొక్క ఋణ గ్రహీతలకు / హామీదారులకు ఇది ఈ-వేలం యొక్క అమ్మకం గురించి చివరి నోటీస్ గా భావించగలరు.

**తేది: 02.06.2025**
**స్థలం : అశ్వారావుపేట**

సం/-
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## నేడు జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

జరిగింది. ఈ రెండు సెషన్ల ద్వారా 2.5 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు ఎంపికయ్యారు. వీరిలో 1.80 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు హాజరైనట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 40 వేల మంది ఈ పరీక్ష రాసుంటారని అంచనా. రేపు అంటే జూన్ 2వ తేదీ ఉదయం 10 గంటలకు ఫలితాలు వెల్లడి కానున్నాయి. మీ ఫలితాలను %యవముఃఐజఋష.అఐ% ద్వారా చెక్ చేసుకోవచ్చు. మీ అప్లికేషన్ నెంబర్, పాస్‌వర్డ్ వివరాలు ఎంటర్ చేసి తెలుసుకోవచ్చు. గత ఏడాది అంటే 2024-25 విద్యా సంవత్సరంలో మొత్తం 23 ఐఐటీల్లో కలిపి 17,760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది స్వల్పంగా సీట్ల సంఖ్య పెరగనుంది. మద్రాస్ ఐఐటీ రెండు కొత్త కోర్సులు ప్రవేశపెట్టి 80 సీట్లు తీసుకొచ్చింది. అటు ఐఐటీ బోంబే కూడా అప్లైడ్ జియో ఫిజిక్స్ కొత్త కోర్సు ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ ఐఐటీల్లో కూడా సీట్ల సంఖ్య పెరగనుంది. జూన్ 2న ఫలితాలు విడుదల కాగా జూన్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. ఈసారి ఆరు విడతల్లో కౌన్సిలింగ్ జరగనుంది.

## దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

భారీ వర్షాలతో కొండచరియలు విరిగిపడి పదిమంది మృతి చెందారు. ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాల కారణంగా సంభవించిన విపత్తులలో మృతుల సంఖ్య 10కి చేరుకుంది. గడిచిన 24 గంటల్లో గౌహతి, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి ఐదుగురు మృతిచెందారు. మేఘాలయలో ఇద్దరు, మిజోరం, నాగాలాండ్, త్రిపురలలో ఒక్కొక్కరు చొప్పున కొండచరియలు విరిగిపడటం, వరదనీటిలో మునిగిపోయి ఐదుగురు చనిపోయారు. అసోంలోని గౌహతిలో కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి చెందారు. అసోం పశ్చిమ ,దక్షిణ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయని ఐఎండీ తెలిపింది. అసోంలోని లఖింపూర్‌తో సహా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. మేఘాలయలో కూడా భారీవర్షాలు బీభత్సం సృష్టించాయి. భారీ వర్షాలకు ముగ్గురు మృతి. గడిచిన 24 గంటల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా మేఘాలయలోని తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలో వృద్ధురాలు, మైనర్ సహా ముగ్గురు మృతిచెందారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో సాధారణ జనజీవనం తీవ్రంగా అస్తవ్యస్తమైంది. మిజోరాంలో భారీ వర్షం కారణంగా 5 ఇళ్లు, హెటల్ కూలిపోవడంతో పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది.

## నేటి నుంచి స్లాట్ బుకింగ్

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభిస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఈ విధానం మంచి ఫలితా లను ఇస్తోందని, స్లాట్" తో రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సందేహాలు తీర్చడానికి వాట్సాప్ నెంబర్ ను(82476 23578) అందుబాటులోకి తెచ్చామన్నారు.ఆస్తి రిజిస్ట్రేషన్



రిజిస్ట్రేషన్లు పెరిగాయని మంత్రి తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ సేవల్లో( ఏఐ) సేవలను ఉపయోగించు కొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతు న్నామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. భూమి సేవలను ఆధు నీకరించడానికి, క్రమబద్ధీ కరించడానికి ఒక ముఖ్య మైన చర్యగా తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుండి అన్ని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రారంభిస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.ఇప్పటివరకు 47 సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ఇప్పుడు మిగిలిన 97 కార్యాలయాలకు విస్తరించనున్నారు. రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ వ్యవస్థను అమల్లోకి తెస్తారు. స్లాట్ బుకింగ్ విధానంతో సమర్ధవంతమైన, పారదర్శకమైన, అవినీతిరహిత రిజిస్ట్రేషన్ సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో పురోగతి సమాచారాన్ని పంచుకున్న మంత్రి పొంగులేటి.. ఏప్రిల్ 10 నుండి స్లాట్ వ్యవస్థ ద్వారా 45,191 కి పైగా పత్రాలు నమోదు చేయబడ్డాయని, 94% వినియోగదారులు సంతృప్తితో ఉన్నారని వెల్లడించారు.


## ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

ఆప్‌కీ ఉమ్మీద్ కా ఖాతా

( షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ )

జోనల్ ఆఫీస్: రూపా సఫైర్, 17వ అంతస్తు, ప్లాట్ నెం.12, సెక్టార్ 18, ఎదురుగా. సంపద రైల్వే స్టేషన్, వాషి, నవీ ముంబై-400 705.
నమోదిత కార్యాలయం: ఉత్కర్ష్ టవర్, NH - 31 (ఎయిర్‌పోర్ట్ రోడ్), సెహ్మల్‌పూర్, కాజీ సరై, హర్హువా, వారణాసి, UP-221 105.

### స్థిరాస్తి స్వాధీన నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమం 3 తో చదవబడిన 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి ప్రతి ఖాతాపై పేర్కొన్న తేదీ నోట్‌లపై డిమాండ్ నోటీసు జారీ చేశారు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద వివరించిన ఆస్తులను ఈ చట్టంలోని సెక్షన్ 13(4) రూల్ 8 కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి **సింబాలిక్ స్వాధీనం** చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తులతో ఏదైనా లావాదేవి క్రింద ప్రతి ఖాతాకు సంబంధించి పేర్కొన్న మొత్తాలు మరియు వడ్డీలకు **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఛార్జీకి లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు ఇక్కడ వివరించబడిన రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించడమైనది.

| క్ర. సం. | బ్రాంచి పేరు | అకౌంట్ నం. | రుణగ్రహీత/గ్యారంటర్ (ప్రాపర్టీ యొక్క యజమాని) | డిమాండ్ నోటీసు తేదీ | స్వాధీనం నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి అమౌంట్ |
|---|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 15421400000 06615 | శ్రీ వేములూరి అబ్బులు S/o. వేములూరి వీర్రాజు (రుణగ్రహీత & తనఖాదారు) మరియు శ్రీ వేములూరి వీర్రాజు S/o. వేములూరి అబ్బులు (సహ రుణగ్రహీత) | 10/01/2025 | 30/05/2025 | ₹ 7,12,667.52/- |
| **ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్):** డోర్ నెం. 2-44 ఇంటి దగ్గర, R.S. నెం. 144, దుళ్ల గ్రామం & గ్రామ పంచాయతీ, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్) 533234. అడ్మెజరింగ్ ఏరియా 289.33 చ. గజాల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ ఆస్తి సరిహద్దు - తూర్పు: 31-00 అడుగులు. పంచాయితీ రోడ్, వెస్ట్: 31- 00 అడుగులు. పంచాయతీ సైట్, ఉత్తరం: 84-00 అడుగులు. సైట్ ఇతరులకు చెందినది, దక్షిణం: 84-00 అడుగులు. పంచాయతీ సైట్. | | | | | | |
| 2 | హైదరాబాద్ | 15421400000 06852 | శ్రీమతి పత్స వెంకట సుబ్బలక్ష్మి భర్త పచ్చ నరహరి సాయి(రుణగ్రహీత) మరియు శ్రీ పచ్చ నరహరి సాయి తండ్రి వెంకటాచలం (సహ-రుణగ్రహీత & తనఖాదారు) | 10/01/2025 | 27/05/2025 | ₹ 7,55,278.19/- |
| **ఆస్తి/ఆస్తుల వివరణ (ఆస్తిలోని మొత్తం భాగం & పార్శిల్):** R.S నం. 571/1, డోర్ నెం. 5-179, మండపాక గ్రామం & గ్రామ పంచాయతీ, తణుకు మండలం, సజ్జపురం SRO, భీమవరం జిల్లా SRO, పశ్చిమ గోదావరి జిల్లా (ఆంధ్రప్రదేశ్) 534218. అడ్మెజరింగ్ ఏరియా 144.87 చ. గజాలు. లో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ ఆస్తి సరిహద్దులుగా - తూర్పు: పత్స గోవర్ధన్‌గిరి స్థలం 42'-0'', పశ్చిమం: పాసేజ్ వే 49'-5'', ఉత్తరం: పెండ్యాల తాతలు ఇల్లు 28'-0'', దక్షిణం: పంచాయతీ రోడ్డు 29' 0'' | | | | | | |

తేది: 02/06/2025
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లి.

WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangan

హైదరాబాద్
సోమవారం, 02 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 154
పేజీలు: 08 | వెల: రూ.2:00



## 11 మందికి శౌర్య పతకాలు

**19 మందికి మహోన్నత సేవా పురస్కారం**
**పోలీస్ సేవా పథకాలను ప్రకటించిన ప్రభుత్వం**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలు ను ప్రకటించింది. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు

మిగతా 2 లో..



## నేడు జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు విడుదల

దేశంలోని ప్రముఖ ఐఐటీల్లో ప్రవేశానికి ప్రతి ఏటా నిర్వహించే జేఈఈ అడ్వాన్స్డ్ 2025 ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. దేశవ్యాప్తంగా మే 18న ఈ పరీక్ష జరిగింది. ఈ ఫలితాల ఆధారంగా ఐఐటీల్లో అడ్మిషన్ లభించనుంది. దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన 23 ఐఐటీల్లో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్ రెండు దశల్లో నిర్వహించే పరీక్షల ద్వారా అడ్మిషన్ లభిస్తుంటుంది. ఈ ఏడాది జనవరి, ఏప్రిల్ నెలల్లో రెండు సెషన్లలో జేఈఈ మెయిన్స్ పరీక్ష

మిగతా 2 లో..

ప్రత్యేకం

# రాజీవ్ యువ వికాసం

## ఒక్క అనర్హుడికి కూడా అందకూడదు

- దరఖాస్తుల పరిశీలన పూర్తవ్వాలి
- కేబినెట్‌లో చర్చ తర్వాతే తుది నిర్ణయం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- రాష్ట్ర అవతరణ వేడుకలపై సమీక్ష
- ఈనెల 5న కేబినెట్ భేటీకి నిర్ణయం
- నేడు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, పంటల సాగు సన్నద్ధతపైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా సమీక్షించారు. సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సీఎస్(ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) పాల్గొన్నారు. ఈనెల 5న కేబినెట్ భేటీ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.దరఖాస్తుల పూర్తి పరిశీలన అనంతరమే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి అర్హులను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్‌లో చర్చించిన తర్వాతే రాజీవ్ యువ వికాసంపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లుగా సమాచారం. ఒక్క అనర్హుడికి కూడా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరదదని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఉపముఖ్యమంత్రికి ఇప్పటికే నివేదిక అందింది. కాగా నివేదికను సీఎం, మంత్రులకు భట్టి విక్రమార్క వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై కేబినెట్‌లో చర్చించాలని నిర్ణయించారు. ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించినందుకు ఉత్తమ్ కుమార్‌రెడ్డికి రేవంత్ రెడ్డి, మంత్రులు అభినందనలు తెలిపారు.ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

మిగతా 2 లో..

# నేటి నుంచి స్లాట్ బుకింగ్

## రిజిస్ట్రేషన్ల సేవలు అందుబాటులోకి..

## మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్:జూన్ 01


తెలంగాణ రాష్ట్రంలో సోమవారం జూన్ 2 న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇప్పటికే 47 చోట్ల స్లాట్ బుకింగ్ సేవలు అమలవుతుండగా మిగిలిన 97 చోట్ల

మిగతా 2 లో..



# భీకర దాడులు..

- రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడులు
- రష్యా వైమానిక స్థావరాలే లక్ష్యంగా దాడి
- 40కి పైగా రష్యా విమానాలు ధ్వంసం!
- దాడులను ధృవీకరించిన రష్యా బలగాలు



రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నేడు రష్యాపై ఉక్రెయిన్ మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ స్థాయిలో డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల తీవ్రత ఎంతగా ఉందంటే, ఉక్రెయిన్ సరిహద్దుకు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న తూర్పు సైబీరియాలోని కీలక వైమానిక స్థావరం కూడా దద్దరిల్లింది. ఇరు దేశాల మధ్య రేపు (జూన్ 2) ఇస్తాంబుల్‌లో కీలక శాంతి చర్చలు జరగనున్న తరుణంలో ఈ పరిణామం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.'ఆపరేషన్ స్పైడర్ వెబ్' (పవుటినా) అనే సంకేతనామంతో ఉక్రెయిన్ భద్రతా విభాగం (ఎస్‌బీయూ) అత్యంత రహస్యంగా, ఏడాది పాటు ప్రణాళిక రచించి ఈ మెగా ఆపరేషన్‌ను అమలు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో భాగంగా బెలాయా (తూర్పు సైబీరియా), ఫిన్‌లాండ్ సమీపంలోని ఆర్కిటిక్‌లోని ఒలెన్యా, మాస్కోకు సమీపంలో ఉన్న ఇవనోవో, డ్యాగిలెవో వంటి పలు కీలక రష్యా వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో

మిగతా 2 లో..

## ఈనెల 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు?!

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**
**స్వదేశానికి రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును దేశానికి రప్పించడానికి దర్యాప్తు బృందం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కాబోతుంది. ఆయనపై ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసు నమోదైన తర్వాత అమెరికాలో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే.

మిగతా 2 లో..




# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అవినీతి, కుటుంబ పార్టీలు

## మోదీ పాలనపై ప్రపంచం మొత్తం విశ్వాసం

- 11ఏళ్లలో పాలనను ఇంటింటికీ వివరించాలి
- యూపీఏ హయాం అంతా కుంభకోణాల మయమే
- కాంగ్రెస్ హయాంలో ఉగ్రదాడులు జరిగాయి
- పౌరులు, సైనికులు 42వేల మంది మృతి చెందారు
- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రపంచం మొత్తం విశ్వాసం, నమ్మకాన్ని వ్యక్తం చేస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిఅన్నారు. 11ఏళ్ల పాలనలో ఒక్కరూపాయి అవినీతి లేకుండా కొనసాగించారన్నారు. యూపీఏ హయాం అంతా కుంభకోణాల మయమే అని ఆరోపించారు. జీరో టాలరెన్స్ విధానంతో నీతివంతమైన పాలనను ప్రధాని మోదీ దేశానికి

మిగతా 2 లో..

# దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు

## వరద గుప్పిట్లో ఈశాన్య రాష్ట్రాలు

## కేరళలో వందలాది ఇండ్లు నీట మునక

## ఆయా రాష్ట్రాల్లో 10 మందికి పైగా మృతి



నైరుతి మన దేశంలో కేరళలో మొదటగా ప్రవేశిస్తాయి. ఈ నేపథ్యంలో కేరళలో ఇప్పటికే భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. అంతేకాదు కేరళలోని పలు జిల్లాల్లో ప్రవహిస్తున్న వరదల కారణంగా వందలాడి ఇండ్లు నీట మునిగాయి. ఇక ప్రజలను ప్రభుత్వం సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. అటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రాల్లో వానలు ముంచెత్తున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో దాదాపు 10 మందికి పైగా మృతి చెందినట్టు వార్తలు వస్తున్నాయి. ఇక ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మేఘాలయ, త్రిపుర మిజోరాం, నాగాలాండ్ లలో

మిగతా 2 లో..

# కొత్తగా మరో 2 లక్షల రేషన్ కార్డులు

## కసరత్తు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం ప్రజా పరిపాలనతో భాగంగా వచ్చిన దరఖాస్తులను వెరిఫై చేసిన అధికారులు 2 లక్షల మందికి కొత్తగా కార్డులు ఇచ్చేందుకు అనుమతించారు. మిగిలిన దరఖాస్తుల వెరిఫికేషన్ కూడా సాగుతోందన్నారు. కొత్తగా అప్లయ్ చేసుకున్న అర్హులకు..రేషన్ కార్డు లభిస్తుందని అధికారులు తెలిపారు. ఈ నెలలో ఒకేసారి 3 నెలలకు సన్నబియ్యం తీసుకోవచ్చు. అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రజాపాలనతో పాటు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుకు



అవకాశం కల్పించింది.అర్హులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలు దఫాలుగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, కార్డుల జారీలో జాప్యం జరుగుతోంది. కొత్త రేషన్ కార్డులతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డులలో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసినవారు కూడా ఎటువంటి స్పందన లేక ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డు లేకపోవడంతో సబ్సిడీ ధాన్యాలు, ఇతర సంక్షేమ పథకాలైన ఆరోగ్య శ్రీ, పింఛన్లు వంటి సౌకర్యాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్రీయ విద్యాలయాల ప్రవేశాల నోటిఫికేషన్

2025-26 విద్యా సంవత్సరానికి కేంద్రీయ విద్యాలయ సంగటన్ (కేవీఎస్) నోటిఫికేషన్ వచ్చేసింది. ఇందులో ఒకటో తరగతిలో ప్రవేశం పొందితే ఇంటర్మీడియట్ వరకు చదువుకోవచ్చు. ఇందులో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య ఉంటుంది. వీటితో పాటు ఫీజుల భారం ఉండదు. మొదట్లో కేవలం ఆర్మీ పిల్లలకు మాత్రమే అవకాశం ఉండగా, ఆ తర్వాత ఐదు కేటగిరీలుగా విభజించి ప్రవేశాలను కల్పిస్తున్నారు.

దరఖాస్తు చేయడం ఎలా : 2025-26 విద్యా సంవత్సరానికి అర్హులైన ఒకటో తరగతి ప్రవేశాలు

ఈ నెల 7వ తేదీ నుంచి 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ

ఈ నెల 31వ తేదీ నాటికి 6 నుంచి 8 ఏళ్ల మధ్యలో వయసున్న విద్యార్థులు అర్హులు

జనన, కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

దరఖాస్తులను పరిశీలించి, లాటరీలో ఎంపిక

ఎంపికైన విద్యార్థుల వివరాలను విద్యాలయం సంఘటన్ నేరుగా ఆయా కేవీఎస్‌లకు పంపుతుంది.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు

విద్యార్థులకు ఎంపిక సంబంధించి తొలి జాబితా ఈనెల 25

రెండో జాబితా ఏప్రిల్ 2

మూడో జాబితా ఏప్రిల్ 7

ఈ అంశాలు ప్రాధాన్యం : నాలుగు ప్రాధాన్య అంశాలతో విద్యార్థుల ఎంపిక చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు, మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు తొలి ప్రాధాన్యం అనేది ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల పిల్లలకు ద్వితీయ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు తృతీయ స్థానం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల ఉద్యోగుల చిన్నారులకు నాలుగో ప్రాధాన్యం కింద సీట్లు కేటాయింపు. విద్యాహక్కు చట్టం కింద 10 సీట్లు ఉంటాయి. ఇందుకు పాఠశాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలోని వారు మాత్రమే అర్హులు.

ఎంపిక విధానం ఇలా : ముందుగా వచ్చిన ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఎంపిక జాబితా విద్యాలయాలకు పంపుతుంది. ఆ తర్వాత జాబితాను సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. జాబితాలో ఉన్నవారు మాత్రమే నిజ ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలి. ఆన్‌లైన్‌లోనే డ్రా విధానం అనేది ఉంటుంది. కంప్యూటరే ర్యాండమ్‌గా విద్యార్థులను ఎంపిక చేస్తుంది.

ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి : దరఖాస్తులో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాధాన్య అంశాలను తప్పనిసరిగా పాటించాలని బోధన్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు. నాలుగు కేటగిరీల్లో దరఖాస్తు చేసేవారికి ఆయా ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అని అన్నారు. ఆర్టీఐ కోటాలో సీటు పొందినప్పటికీ కేటగిరీని తప్పుగా ఎంచుకుంటే సీటు రాదన్నారు. సాధారణ ప్రజలు దరఖాస్తు చేసే క్రమంలో ఐదో కేటగిరీని ఎంచుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు.







# డిగ్రీ అర్హతతో అసిస్టెంట్ కమాండెంట్ జాబ్స్

మేటి యూనిఫామ్ జాబ్స్ ఆశించేవారు రాయాల్సిన పరీక్షల్లో ముఖ్యమైంది. యూపీఎస్సీ నిర్వహించే అసిస్టెంట్ కమాండెంట్. ఏసీపీ, డీఎస్పీతో సమాన హోదా ఉన్న జాబ్ ఇది. ఫిజికల్ టెస్టు, పరీక్ష, ఇంటర్వ్యూలతో నియామకాలు ఉంటాయి. ఎంపిక అయినవారు లెవెల్-10 వేతనంతో సాయుధ దళాల్లో సేవలు అందించవచ్చు. ఇటీవలే 357 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల అయింది.

అసిస్టెంట్ కమాండెంట్ జాబ్‌కి ఎంపికి అయినవారు అంతర్గత భద్రత ప్రధాన లక్ష్యంగా సాయుధ బలగాలు అయిన సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్సు (సీఆర్‌పీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సు (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సీఐఎస్ఎఫ్), సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్సు (ఐటీబీపీ) లో విధులు నిర్వహిస్తారు. వీరికి గ్రూప్-ఎ గెజిటెడ్ ఆఫీసర్ హోదా వస్తుంది. పాతిక సంవత్సరాలలోపు వయసు ఉన్న గ్రాడ్యుయేట్లంతా పోటీపడవచ్చు. మహిళలకు కూడా అవకాశం ఉంది. లెవెల్-10 రూ.56,100 మూలవేతనం, హెచ్ఆర్ఏ, డీఏ, అలవెన్సులతో మొదటి నెల నుంచే రూ.లక్ష కంటే అధిక జీతం పొందవచ్చు. పదోన్నతులతో పాటు పని చేస్తున్న విభాగానికి ప్రధాన అధికారి కావచ్చు.

**ప్రశ్నలిలా** : పేపర్ 1 : 6 అంశాల్లో అభ్యర్థి సమర్థతను పరీక్షిస్తారు. మెంటల్ ఎబిలిటీలో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (న్యూమరికల్ ఎబిలిటీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్), రీజనింగ్ ప్రశ్నలు వస్తాయి. జనరల్ సైన్స్‌లో దైనందిన జీవితంతో ముడిపడే ప్రశ్నలు ఉంటాయి. ఇందులో బయోటెక్నాలజీ, ఐటీ, పర్యావరణం అంశాలకు ప్రాధాన్యం. వర్తమాన సంఘటనలు విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం సంతరించుకున్న వివిధ అంశాలను చదవాలి. కళలు, నాగరికత, క్రీడలు, సాహిత్యం, పాలనా విభాగాలు, వర్తకం, ప్రపంచీకరణ, పరిశ్రమలు, మొదలైనవాటికి ప్రాధాన్యం. ఇండియన్ పాలిటీ అండ్ ఎకానమీలో భారత రాజ్యాంగం, దేశ రాజకీయ వ్యవస్థ, ప్రజా పరిపాలన భారత ఆర్థిక పురోగతి, సామాజిక వ్యవస్థ, ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా సమస్యలు, మానవ హక్కులు, వాటి సూచికలు మొదలైన వాటిపై ప్రశ్నలు ఉంటాయి. భారత దేశ చరిత్ర విభాగం నుంచి ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలతో ముడిపడే అంశాలను ప్రశ్నిస్తారు. అలాగే జాతీయవాదం, స్వాతంత్ర్య ఉద్యమం సంఘటలకు సంబంధించిన ప్రశ్నలూ వస్తాయి. భూగోళశాస్త్రంలో సామాజిక, భౌతిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన జాతీయ, ప్రపంచ సంఘటనలకు ప్రాధాన్యం ఉంది.

**పేపర్ 2** : ఇందులో 2 భాగాలు. పార్ట్-ఏలో వ్యాసాలపై ప్రశ్నలు వస్తాయి. వీటికి 80 మార్కులు. ఇంగ్లీష్ లేదా హిందీలో జవాబు రాయాలి. ఇందులో భాగంగా ఆధునిక భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్య ఉద్యమం, పాలిటీ, జాగ్రఫీ, భద్రత, ఎకానమీ, మానవ హక్కుల సంఘటనలు, అనలిటికల్ ఎబిలిటీ మొదలైన ప్రశ్నలు వస్తాయి. పార్ట్-బీలో అభ్యర్థి ఇంగ్లీష్ నైపుణ్యాలను పరీక్షిస్తారు. ప్రెసీ, కాంప్రహెన్షన్, లాంగ్వేజ్ స్కిల్స్ నుంచి 120 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఇంగ్లీష్‌లోనే జవాబులు రాయాలి.

**పరీక్ష ఎలా ఉంటుందంటే?** : మొత్తం 2 పేపర్లు. పేపర్-1కు 250 మార్కులు. వ్యవధి రెండు గంటలు. జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్‌ల్లో 125 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకూ మూడో వంతు మార్కులు తగ్గిస్తారు. పేపర్-2 డిస్క్రిప్టివ్. దీనికి 200 మార్కులు. వ్యవధి మూడు గంటలు. ఇందులో ఎస్సే, జనరల్ స్టడీస్, కాంప్రహెన్షన్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో అర్హత సాధిస్తేనే పేపర్-2 మూల్యాంకనం చేస్తారు. పేపర్-2లో కనీసం 25% అంటే 50 మార్కులు పొందాలి. ఇలా అర్హుల జాబితా నుంచి రిజర్వేషన్లు, మెరిట్ ప్రకారం కొంత మందిని ఎంపిక చేసి, ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తారు.

**ఫిజికల్ టెస్టులు** : పురుషులకు 50 కి.గ్రా. బరువు, 165 సెం.మీ. ఎత్తు, 81 సెం.మీ. ఛాతీ విస్తీర్ణం ఉండాలి. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. పెరగాలి. మహిళలకు 46 కి.గ్రా. బరువు, 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. వంద మీటర్ల దూరాన్ని పురుషులు 16, మహిళలు 18 సెకన్లలో పూర్తి చేయాలి. అనంతరం 800 మీటర్ల దూరాన్ని పురుషులు 3 నిమిషాల 45 సెకన్లలో, మహిళలు 4 నిమిషాల 45 సెకన్లల్లో పూర్తి చేయాలి. లాంగ్ జంప్‌లో 3 ప్రయత్నాల్లో పురుషులు కనీసం ఒకసారి 3.5 మీటర్లు, మహిళలు అయితే 3 మీటర్లు దూరం దూకాలి. షాట్‌పుట్‌లో 7.26 కి.గ్రా. దిమ్మను పురుషులు 3 ప్రయత్నాల్లో ఒకసారైనా 4.5 మీటర్ల దూరానికి విసరాలి. మహిళలకు దీన్ని మినహాయించారు. ఫిజికల్ టెస్టుల్లో అర్హత పొందితే చాలు. మార్కులు ఉండవు.

**ఇంటర్వ్యూ** : ఫిజికల్ టెస్టుల్లో అర్హత సాధించిన వారికే మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అందులో విజయవంత అయితే మౌఖిక పరీక్ష ఉంటుంది. దీనికి 150 మార్కులు. రాత పరీక్ష, ఇంటర్వ్యూలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్లు అనుసరించి, తుది నియామకాలుంటాయి. గత కటాఫ్‌ల ప్రకారం పరీక్ష, ఇంటర్వ్యూల్లో 330 మార్కులు పొందిన జనరల్ అభ్యర్థులకు జాబ్ వస్తుంది.

**ముఖ్యమైన వివరాలు :**

ఖాళీలు : 357. బీఎస్ఎఫ్ 24, సీఐఎస్ఎఫ్ 92, ఐటీబీపీ 4, సీఆర్‌పీఎఫ్ 204, ఎస్ఎస్‌బీ 33.

అర్హత : ఏదైనా డిగ్రీ

వయసు : ఆగస్టు 1, 2025 నాటికి 20-25 సంవత్సరాలు మధ్య ఉండాలి. ఆగస్టు 2, 2000 - ఆగస్టు 1, 2005 మధ్య పుట్టిన అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదు సంవత్సారాలు; ఓబీసీలకు మూడు సంవత్సరాలు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు : ఈ నెల 25, 2025 సాయంత్రం ఆరు వరకు.

దరఖాస్తు ఫీజు : మహిళలు, ఎస్టీ, ఎస్సీలు చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి రూ.200

పరీక్ష తేదీ : ఆగస్టు 3, 2025

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు : విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి.

మరిన్ని వివరాలకు https://upsc.gov.in/ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# నైట్ ఔట్స్ ప్లాన్ చేస్తున్నారా?



పరీక్షలు జీవితంలో ఓ భాగం మాత్రమే. క్రికెట్‌లో ఎంత ఒత్తిడి ఉన్నా బ్యాటర్ బాల్‌పై మాత్రమే దృష్టి పెట్టి సిక్సర్, ఫోర్ ఎలా కొడతాడో విద్యార్థులు కూడా అలాగే ఒత్తిడిని అధిగమించి చదువుపై దృష్టిసారించాలి. దినచర్య, అభ్యసన కోసం ప్రణాళిక రూపొందించుకుని చిత్తశుద్ధి, ఏకాగ్రతతో సాధన చేయాలి. పురోగతి సాధించాలంటే సరైన నిద్ర, పోషకాహారం చాలా ముఖ్యం. అందరికీ 24 గంటల సమయమే ఉంటుంది. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవారే విజయాలు సాధిస్తారు.మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెడుతున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు వేకువ జామునే విద్యార్థుల ఇంటి తలుపుతట్టే కార్యక్రమానికి యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు శ్రీకారం చుట్టారు. మార్చిలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మానసిక విశ్లేషకులు, ఉపాధ్యాయులు, వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.పరీక్షకు ముందు రోజు అర్ధరాత్రి వరకు మేల్కొని పుస్తకాలు చదివితే నష్టమే అధికంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షల వేళ మంచి నిద్ర విద్యార్థులకు అవసరం.ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అతిగా తినడం, అస్సలే భోజనం చేయకుండా ఉండకూడదు. శాకాహారం మితంగా తీసుకోవాలి. కనీసం ఎనిమిది గ్లాసుల మంచి నీరు, ఆకుకూరలు, పాలు, తాజా పండ్లు, తీసుకుంటే మంచిది. మసాలా పదార్థాలు తగ్గించాలి.గంటల తరబడి చదివితే మెదడులో ఏమీ నిక్షిప్తం కాదు. చదివేప్పుడు మధ్య మధ్యలో కొంత సమయాన్ని మనసుకు నచ్చిన ఆట ఆడటం, సంగీతం వినడం, బొమ్మలు గీయడం లేదా నడకకు కొద్ది సమయాన్ని వెచ్చిస్తే మనసుకు సాంత్వన చేకూరి చదివింది గుర్తుంటుంది.పరీక్ష రాసి వచ్చిన తర్వాత ఆ పరీక్షలపై చర్చించకపోవడం మేలు. మార్కులు తగ్గొచ్చని స్నేహితులతో చర్చిస్తే బాధ, మానసిక ఒత్తిడి ఎక్కువై ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది.ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం ఉత్తమ ఫలితాలను అందిస్తుంది. ఏ పని అయినా చేయగలననే ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. కాళ్లు, చేతులు లేని వారు ప్రపంచ రికార్డులు సృష్టిస్తున్నారు. అన్ని సదుపాయాలున్నా మనం, ఏడాది పాటు చదివి ఉత్తమ ఫలితాలు సాధించలేమా? అనే ప్రశ్న వేసుకుంటే, ఆత్మవిశ్వాసం పెరిగి ఎక్కువ మార్కులు సాధించవచ్చు.

# అరిగేవే ఆరగించు - సత్ఫలితం సాధించు

**-పరీక్షల వేళ విద్యార్థుల ఆహార అలవాట్లపై వైద్య నిపుణుల కీలక సూచనలు**

**పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయం ఇది. పది, ఇంటర్ విద్యార్థులు ప్రిపరేషన్‌లో నిమగ్నమయ్యారు. ఉత్తమ గ్రేడ్, మార్కులు రావాలని ఆహారం, నిద్రను కొందరు నిర్లక్ష్యం చేస్తుంటారు. తల్లిదండ్రులు ఈ సమయంలో పిల్లలను పట్టించుకోవాలి. విద్యార్థుల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపునకు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే అంశంపై వైద్య నిపుణులు జనరల్ ఫిజిషియన్ రాగవేణి, పోషకాహార వైద్యులు సూచనలిచ్చారు. మరి అవేంటో చూద్దామా?ఉదయం కచ్చితంగా అల్పాహారం తీసుకోవాలి.**

అందులో తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఉండేలా చూసుకోవాలి. దోశ, ఇడ్లీ, వడ, ఊతప్పం, పెసరట్టు వంటివి మంచిది. వీటిలో ప్రొటీన్లు అత్యధికంగా ఉంటాయి. పల్లి చట్నీ శరీరానికి రక్షణగా పని చేస్తుంది. మధ్యాహ్నం, రాత్రి భోజనం, సాయంత్రం అల్పాహారం తప్పకుండా తీసుకోవాలి. భోజనాన్ని 75 శాతం తీసుకోవాలి. 25 శాతం ఖాళీ కడుపుతో ఉండాలి. ఎత్తు, వయసుకు తగిన సమతులాహారం ఉండాలి.

**జంక్ ఫుడ్ పక్కన పెట్టాలి** : శీతల పానీయాలు, ఐస్‌క్రీంలు, చిప్స్, బర్గర్లు, నూడుల్స్, స్వీట్లు, సమోసాలకు దూరంగా ఉండాలి. ఇంట్లో వండుకునే ఆహారం తీసుకోవాలి. పరీక్షలు పూర్తయ్యేవరకు బయట ఫుడ్ తినకుండా ఉంటే మంచిది. ప్రధానంగా బొబ్బర్లు, ఉడికించిన కోడిగుడ్లు, శనగలు, వాల్‌నట్స్, బాదం, పిస్తా, పుచ్చకాయ, కొబ్బరినీళ్లు, మొలకెత్తిన, నానబెట్టిన గింజలు, పల్లి పట్టీలు, నువ్వుల లడ్డు, గుమ్మడి గింజలు, క్యారెట్, బీట్రూట్, నిమ్మరసం, చెరకు రసం, రాగిజావ, అంబలి, కీర, దోస, మజ్జిగలను తీసుకోవడం మంచిది. పాలిష్ పట్టని బియ్యం అన్నానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆదుర్దాను ఇవి తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు తీసుకోవచ్చు. ఈ పదార్థాలు జ్ఞాపకశక్తికి ఉపయోగపడతాయి.

వాటి నియంత్రణపై అవగాహన : కారం, పులుపు, నూనెలు, మసాల వినియోగం తగ్గించాలి. పిల్లలకు కచ్చితంగా ఉప్పు వినియోగంలో నియంత్రణపై అవగాహన పెంచాలి. వాటి వినియోగం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై అవగాహన ఉంటే మంచి అలవాట్లు అలవడతాయి.

**మేలు చేసే తాజా** : కాలానుగుణంగా తాజాగా ఉండే పండ్లు మాత్రమే తినాలి. ఆకుకూరలు తీసుకోవాలి. పండ్లను వివిధ రంగుల్లోనివి తీసుకోవాలి. జీర్ణవ్యవస్థకు చక్కగా పనిచేస్తాయి.

**ప్రశాంతంగా నిద్ర** : ప్రతి రోజు రాత్రికి 10 గంటల లోపు నిద్రపోయిన తెల్లవారుజామున 4 గంటలకు లేచే అలవాటు చేసుకోవాలి. కాలకృత్యాలు తీర్చుకొని చదువు కొనసాగించాలి. తెల్లవారుజాము మనసు ప్రశాంతంగా ఉంటుంది. కనీసం రోజుకు 6 లీటర్ల నీటిని తాగాలి. శరీరంలో డీహైడ్రేషన్ అయి కళ్లు తిరిగే ప్రమాదం ఉంటుంది. మాంసాహారం మితంగా తీసుకోవాలి. కొద్ది నిమిషాల పాటు నడక, యోగా, ధ్యానం చేయాలి. సరిపోయేంత నిద్ర లేక పరీక్షల సమయంలో ఆరోగ్యం దెబ్బతింటుంది.

# గేట్ స్కోరుతో గెయిల్ ఉద్యోగాలు

న్యూ దిల్లీలోని ప్రభుత్వరంగ సంస్థ గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్) 73 ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ ఉద్యోగాలను ప్రకటించింది. గేట్-2025 స్కోరు ఆధారంగా ఈ పోస్టులను భర్తీ చేస్తారు. మొత్తం ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టుల్లో కెమికల్-21, ఇన్‌స్ట్రుమెంటేషన్-17, ఎలక్ట్రికల్-14, మెకానికల్-8, బీఐఎస్-13 ఉన్నాయి.

అర్హతలు: సంబంధిత విభాగాల్లో బీఈ/ బీటెక్/ బీఎస్సీ ఇంజినీరింగ్ 65 శాతం మార్కులతో పూర్తి చేయాలి. గేట్-2025 స్కోరు ఉండాలి. ఫుల్‌టైమ్ రెగ్యులర్ కోర్సులు చేసినవారు, ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ చేసినవారు, 2024-2025లో ఇంజినీరింగ్ చివరి ఏడాది చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. 2023, అంతకుముందు ఇంజినీరింగ్ చేసినవారు దరఖాస్తుకు అనర్హులు. గ్రూప్ డిస్కషన్ పర్సనల్ ఇంటర్వ్యూలో ఎంపికైనవారి వివరాలను వెబ్‌సైట్‌లో పేర్లను ఇస్తారు.

ఎంపిక: గేట్-2025 స్కోరు ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్టు చేస్తారు. ఆ తర్వాత గ్రూప్ డిస్కషన్/ పర్సనల్ ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. గేట్-2024, అంతకు ముందు మార్కులను పరిగణనలోకి తీసుకోరు. ఉద్యోగులైతే ఇంటర్వ్యూ సమయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి. ఎంపికైనవారు ఏడాది ప్రొబేషన్‌లో పనిచేయాల్సి ఉంటుంది.

వయస్సు : ఈ ఉద్యోగానికి వయస్సు 26 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్లు, దివ్యాంగులకు పది నుంచి పదిహేనేళ్ల సడలింపు ఉంటుంది.

వేతనం : రూ.60,000-1,80,000. ప్రొబేషన్ సమయంలో రూ.60,000 వేతనం చెల్లిస్తారు. మూలవేతనంతో పాటు అలవెన్స్‌లు, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే, హెచ్ఆర్ఏ/ మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ మొదలైన సదుపాయాలు ఉంటాయి. ఒకరు ఒక్క దరఖాస్తును మాత్రమే పంపాలి. ఒకటికంటే ఎక్కువ పంపితే అన్నింటినీ తిరస్కరిస్తారు. ఇవి జాగ్రత్తగా చూసుకోని దరఖాస్తు చేసుకోవాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 18.03.2025 వరకు ఉంటుంది.



### ఉద్యమకారులకు ఇచ్చిన హామీ పై

## సీఎం ప్రకటన చెయ్యాలి: సంజయ్ దాస్ గౌడ్



**నల్గొండ జూన్ 01(సాక్ష్యం న్యూస్):** రేపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల హామీల భాగంలో ఇచ్చిన వాగ్దానాలను ఎప్పటి వరకుఅమలు చేస్తారో స్పష్టమైన ప్రకటన ను చేయాలని రాష్ట్ర తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా అది కార్యరూపం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలలో తెలంగాణ అమరవీర కుటుంబాలకు, ఉద్యమకారులకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుటుంబాలకు, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి కేసులు నమోదయి జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్ర సాధాకులుగా, పోరాట యోధులుగా గుర్తించి పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేటట్టు రేపు జరిగే ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారులు తరఫున డిమాండ్ చేస్తున్నాం.

### దళిత వామపక్ష

## నాయకుడు బచ్చలకూరి జార్జికి జోహార్లు



**కోదాడ జూన్ 1 (సాక్ష్యం)** మానవ వికాస వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఏపీటీఎఫ్ మరియు డి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘా లలో మండల జిల్లా స్థాయిలో పనిచేసిన వామపక్ష భావజాలం కలిగిన బచ్చల కూరి జార్జి ఆకస్మిక మరణానికి యావత్ ఉపాధ్యాయ లోకం అభ్యుదయ బహుజన వాదులు దిగ్భ్రాంతికి గురయ్యారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు శేషు, సోమయ్య, ముత్తవరపు రామారావు, నక్క సత్యనారాయణ, వెంకటరత్నం, వెంకటరామిరెడ్డి, శ్రీహరి తదితరులు నివాళులర్పించారు.

## విజయ్ దంత వైద్యశాల కోదాడకు మంచి పేరు తీసుకరావాలి

– జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు







**కోదాడ జూన్ 1 ( సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్ రాజీవ్ చౌరస్తా లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ఆశీస్సులతో ఏర్పాటుచేసిన విజయ్ దంత వైద్యశాలను జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ్ దంత వైద్యశాల కోదాడకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఈ దంత వైద్యశాలలో అడ్వాన్సుడ్ డిజిటల్ ఎక్సరే, రోటరీ రూట్ కెనాల్ ట్రీట్మెంట్, ఇంప్లాంట్ ట్రీట్మెంట్, దంతాలకు సంబంధించిన ప్రతి ఒక్క ట్రీట్మెంట్ పేదలకు అందుబాటు ధరలోనే అందిస్తున్నట్లు తెలిపారు. దంత వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత డెంటల్ చెక్ ప్ నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎర్రమల ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు విజయకుమార్, నాగేంద్ర, నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ లు యరమాల సుశీల బెంజిమెన్, ముంద్ర రంగారావు, అల్సగాని శరభయ్య, మేకల ప్రతాప్, మేకల వెంకట్రావు, ముంద్ర శివరామకృష్ణ, ఏ గురవయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## దేవుడిని కుల, మతాలకు పరిమితం చేయడం విచారకరం


సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం



**కోదాడ జూన్ 1 (సాక్ష్యం)** ఎక్కువ మంది తమ స్వార్థం కోసం దేవుడిని కుల, మతాలకు పరిమితం చేస్తూ ప్రజలకు బోధనలు చేయడం అత్యంత విచారకరం అని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ సభ్యులు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామ శివారు సర్వేశ్వరపురంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. దేవుడు కుల, మతాలకు అతీతుడు అన్నారు. కలియుగంలో మతాలు ఏర్పడ్డాయని, లక్షల సంవత్సరాల క్రితమే భారతదేశంలోని ప్రజలు దేవుని జ్ఞానం తెలుసుకొని అర్థవంతంగా జీవించారన్నారు. కాలక్రమంలో ధర్మాల స్థానంలో అధర్మాలు వచ్చిచేరాయన్నారు. నేడు చాలా మంది తమ మతమే గొప్ప అని, తమ దేవుడే గొప్ప అని భావిస్తూ ఇతర మతాల వారి పట్ల ద్వేష భావాన్ని కలిగి ఉండడం దురదృష్టకరం అన్నారు. దేవుని జ్ఞానం ప్రజలకు తెలియాలనే సదుద్దేశ్యంతో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలకు వివరణ వ్రాయడంతో పాటు 100కి పైగా గ్రంథాలు రచించాడన్నారు. త్రైత సిద్ధాంత గ్రంథాలు సత్యసమేతంగా దేవుని జ్ఞానాన్ని మనిషికి పరిచయం చేస్తాయన్నారు. ఇంటింటి ప్రచారంలో ముత్తవరపు శైలజ, చందన, వంగాల మహేష్, విజయ, జాస్తి శివరామకృష్ణ పాల్గొన్నారు.

## రావి ఆకుపై ప్రపంచ సుందరి

**నారాయణఖేడ్ జూన్ 1( సాక్ష్యం న్యూస్,)** మిస్ వరల్డ్–2025 విజేతగా థాయ్ లాండ్ సుందరి సుచాత చువాంగ్ శ్రీ నిలిచారు. మిస్ వరల్డ్–2025 కిరీటాన్ని ఆమె సొంతం చేసుకున్నారు. దీంతో ఆమెకు ప్రపంచవ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరిగిన 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయిలాండ్ కు చెందిన సుచాత చువాంగ్ శ్రీ చరిత్ర సృష్టించారు. మిస్ వరల్డ్–2025 విజేతగా నిలిచారు. మిస్ వరల్డ్ గా ఎంపికైన సుచాతకు రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కనుంది. థాయ్ లాండ్ లోని ఫుకెట్ అనే ప్రాంతంలో సుచాత జన్మించారు. మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్ లు ఈ పోటీల్లో పాల్గొన్నారు.సుందరి సుచాత చువాంగ్ కు రావి ఆకుపై ఆమె చిత్రాన్ని వేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ గుండు శివ కుమార్ లీఫ్ ఆర్టిస్ట్ నారాయణఖేడ్.



## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరం

– ఉచిత మెడికల్ క్యాంపు – మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జూన్ 1** జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం రఘునాథ్ పల్లి మండలంలో కంచనపల్లి గ్రామంలో గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని కందుకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుచున్నాను. స్థలం:కంచనల్లి. పుట్టలమ్మగుడి పక్కన ప్రాథమిక పాఠశాల స్కూల్ లో. 03.06:2025 మంగళ వారం ఉదయం 09:30నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపునిర్వహించడం జరుగుతుంది. అందరూ పాల్గొని విజయవంతం చేయాలనికోరుకుంటున్నాము. ఈక్యాంపులోఉచితబీపీ,షుగర్ పరీక్షలు చేసి ఉచితంగానే డాక్టర్సంప్రదింపులుజరుగుయి. ఆ తరవాత వారికి సంబంధించినమోకాళ్ళ నొప్పులకు నడుము నొప్పులు,దగ్గు, దమ్ము, జ్వరం, నడుము నొప్పి,ఆయాసం,తలనొప్పి,ఆకలి లేకపోవడం,సర్ది, దురద,బలానికిందులు,చిన్నపిల్లలకి మరియు రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు కూడా ఉచితంగా ఇస్తారు. ఇంకా ఎవరికైనా ఏమైనారక్త పరీక్షలు, ఎక్రేలు, స్కానింగ్ లుబలానికిమందుల, సిటీ స్కానింగ్ మెదడు మరియు మోకాళ్ళకు, నడుముకి ఎంఆర్ఐ స్కానింగ్ లు,ఆపరేషన్ లు ఉన్న కూడా వారిని ఎంపిక చేసి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగానే చేస్తారని డాక్టర్ల క్యాంప్ బృందం వారు తెలిపారు. కాబట్టిఅందరూఈఅవకాశాన్ని కంచనపల్లి గ్రామము మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల ప్రజలు ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలని మనవి.

## తెలంగాణ దళిత విద్యార్థులను అవమానిస్తారా..? కుతాడి శివరాజ్

– గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణీని తక్షణమే సస్పెండ్ చేయాలి..!

– రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్



**బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** టాయిలెట్లు విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ఎస్సీ గురుకులాల సెక్రటరీ " అలుగు వర్షిణి " పై చర్యలు తీసుకోవాలని,వెంటనే సస్పెండ్ చేయాలని " రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా " క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు " కుతాడి శివరాజ్ " ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వివరాల్లోకెళితే గురుకులాల్లో చదివే విద్యార్థులతో పనులు చేయించుకుంటాం..వాళ్లు వాడే టాయిలెట్లను వారే శుభ్రం చేసుకుంటే తప్పేంటి అని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఆలోచనతోనే ఐఏఎస్ అధికారి రాష్ట్ర ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి ఇలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అలుగు వర్షిణిని తక్షణమే విధుల నుంచి తొలగించకపోతే రానున్న రోజుల్లో " రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా " రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## 'అలుగు వర్షిణీ ' తక్షణమే దళిత విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి : జై స్వరాజ్ పార్టీ

– మీ ఇంట్లో టాయిలెట్లను మీరు ఎన్నడైనా కడిగారా..? : కాసాని శ్రీనివాసరావుగౌడ్

– రేవంత్ సర్కార్ తక్షణమే అలుగు వర్షిణీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే..?



**బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం ప్రతినిధి** రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు" కాసాని.శ్రీనివాసరావు గౌడ్ " తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల మేరకు ఆదివారం నాడు జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా జాతీయ అధ్యక్షులు" కాసాని.శ్రీనివాసరావు గౌడ్ " మాట్లాడుతూ.. మే నెల నుంచి స్వీపింగ్,శానిటేషన్ కార్మికులను తొలగించి ఆ పనులను విద్యార్థుల పైనే మోపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థులే ఆ పనులు చేయాలంటూ సీనియర్ ఐఏఎస్,ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి వ్యాఖ్యానించటం సరైంది కాదన్నారు. ఆమె తన ఇంట్లోన్ని టాయిలెట్లను మీ చేతులతోనే ఎన్నడైనా క్లీన్ చేశారా..? అంటూ సూటిగా ప్రశ్నించారు" కాసాని.శ్రీనివాసరావు గౌడ్ ". తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల చేత టాయిలెట్లు శుభ్రం చేయించడం పై జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు " కాసాని శ్రీనివాసరావుగౌడ్ "తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.'బోర్డు తుడవడం.. టాయిలెట్ కడగడం కాదు..మీ పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను క్లీన్ చేయగలరా..? అది కూడా రెగ్యులర్‌గా..? 'అని ఐఏఎస్ అలుగు వర్షిణిని ఆయన సూటిగా ప్రశ్నించారు..?విద్యార్థులు ఇలాంటి పనులు చేయాల్సిందేనని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గమన్నారు. ఈ వివక్ష నుంచి తప్పించడానికే బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేశారని,కానీ ఇప్పుడు డిగ్నిటీ ఆఫ్ లేబర్ పేరుతో విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగించడం కుల వివక్ష,శ్రమ దోపిడీ అవుతుందని " కాసాని.శ్రీనివాసరావు గౌడ్ "ఆరోపించారు. శ్రమను గౌరవించడం నేర్పడం వేరు,విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలల్లో మొత్తంగా శానిటేషన్ వర్కర్లను తొలగించి,ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమన్నారు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం పై మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని పరిగణాలోకీ తీసుకోని తక్షణమే ఈ అధికారిని సస్పెండ్ చేయలంటూ ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్నికీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్నికీ జాతీయ కార్యదర్శి ఆర్ యస్ జై థామస్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరుకు రమేష్,ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు గౌడ్, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపుకు సైనికుడిలా పని చేయాలి

– బిజెపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**ఖానాపురం జూన్ 1( సాక్ష్యం న్యూస్ ) :** స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని రాణా ప్రతాప్ రెడ్డి బిజెపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బిజెపీ ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిజెపి శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని గ్రామాలలో జెడ్పిటీసీ ,ఎంపీటీసి, సర్పంచ్ అభ్యర్థులతో పాటు ప్రతి వార్డులలో అభ్యర్థులను ఎంపిక చేసి బరిలో నిలబెట్టాలని సూచించారు. అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారాపు అశోక్ ,జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ ,జల్లి మధు , జిల్లా కౌన్సిల్ మెంబర్, మండల ఉపాధ్యక్షులు మండవ నరేష్, గోలి అరవింద్ రెడ్డి, యాకస్వామి, కోశాధికారి మండవ కనకదుర్గ , కార్యదర్శులు అటికే సునీత–కుమారస్వామి, గోంది కిరణ్ ,బానోతు అనిల్ ,షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



### కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేసిన టెలికం కాలనీ నూతన కమిటీ

**అల్వాల్ సర్కిల్ జూన్ 1 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ను కలిసిన టెలికం కాలనీ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను శాలువాతో సన్మానించి, టెలికం కాలనీలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ, వ్యవస్థను బాగు చేయాలని స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని, తదితర పెండింగ్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులు కూడా తమకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమణారెడ్డి, కుముద దేవి, సంజయ్ కిరణ్, ప్రమోద్ కుమార్, బ్రహ్మచారి, డివిన్ రావు, శోభ, తిలక్, చంద్రిక, చంద్రకళ, ఇతరులు పాల్గొన్నారు.

## గోపాల్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి



**మల్కాజిగిరి జూన్ 1 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం లోని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ కాలనీవాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గోపాల్ నగర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సరఫరా తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు గోపాల్ నగర్ కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారుల తో మాట్లాడి గోపాల్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గోపాల్ నగర్ కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్, గోపాల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణకుమార్, కార్యదర్శి నాగేష్, సలహాదారులు డి. ఎస్. ఎన్. రాజు, వరసిద్ధి వినాయక ఆలయ చైర్మన్ ఉమామహేశ్వర్, కార్యదర్శి మధుసూదన్, కృష్ణమూర్తి వినోద్ నాగేశ్వరరావు రాజేంద్ర కుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక పరమేశ్వరి ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన సంఘ సేవకులు

– తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా నర్సాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక పరమేశ్వరి దేవత ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరైనారు. వీరిని శ్రీ రేణుక పరమేశ్వరి దేవాలయ నిర్మాణ దాత, మరియు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ పబ్బా మహేష్ గుప్తను ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ శ్రీ రేణుక పరమేశ్వరి అమ్మవారి దయ వల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామమాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రాములు గౌడ్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం ర్యాలీ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్.01 (సాక్ష్యం న్యూస్)** ఫిట్ ఇండియా లో భాగంగా జూన్ 2 అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా సైకిల్ ర్యాలీనీ జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ఎన్టీఆర్ స్టేడియంవరకు జరిగిన ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి ఓ. జ్యోతి మాట్లాడుతూ సైక్లింగ్ వలన శరీరానికి అందం, ఆరోగ్య పటుత్వం లబిస్తుందని, సైకిల్ తొక్కడం వలన స్ట్రెస్ నుంచి విడుదల పొందుతారని, కాలుష్యరాహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్ కుమార్ స్వామి తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరియన్ స్విమ్మింగ్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా స్విమ్మింగ్ పోటీలు






**సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 1...** సికింద్రాబాద్‌లోని తార్నాకలోని అరియన్ స్విమ్మింగ్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రైల్వే ఆఫీసర్స్ క్లబ్ 5-18 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం ఉత్కంఠభరితమైన ఈత పోటీని నిర్వహించింది. 70 మంది యువ ప్రతిభావంతులు పాల్గొని బంగారు, వెండి మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. తెలంగాణ హైకోర్టు మరియు భారత సుప్రీంకోర్టు న్యాయవాది ఎన్. అన్నపూర్ణ, ఎస్. అభిధ మా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అమూల్యమైన కృషి చేసినందుకు కిషోర్, ఎ. శ్రీనివాస్,మురళి, శ్రీనివాస్, మెహబూబ్ జిలాని ఇతర తల్లిదండ్రులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వారు జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు.

## ఘనంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఓయూ ఎస్ఐ వెంకటేశ్వర్ రావు పదవి విరమణ వేడుక




**సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 1...** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు పదవి విరమణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగిచాలను అందజేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అందరితో స్నేహంగా ఉండే ఎస్సై వెంకటేశ్వరరావు పదవి విరమణ పొందడంతో ఆయనకు అభినందనలు.

## ఈ నెల 9న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

– రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి శివారెడ్డి

**నాగర్ కర్నూల్, సాక్ష్యం, జూన్ 1...** జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ,రామకృష్ణ టాకీస్ రోడ్డులోని శోభ ఆప్టికల్ లో ఈ నెల 9న, (సోమవారం) ఉదయం 09 గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్ నాగర్ లోని లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు జిల్లా ఆస్పత్రిలో రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు,ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కు 9440454284-8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.



## ప్రతిభ పురస్కార అవార్డు అందుకున్న మెరుగు ప్రసన్న



**ఖానాపురం జూన్ 1( సాక్ష్యం న్యూస్ ) :** గోపా వరంగల్ హనుమకొండ జిల్లాల కమిటీలు సంయుక్తంగా నిర్వహించిన గౌడ విద్యార్థుల ప్రతిభ పురస్కార అవార్డు 2025 ఘనంగా నిర్వహించడం జరిగింది. వరంగల్ జిల్లా ఖానాపురం విద్యార్థిని మెరుగు ప్రసన్న పదవ తరగతిలో 560 మార్కులకు సాధించి ప్రతిభ కనబరిచినందుకు గాను గౌడ ప్రతిభపురస్కార్ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీ కన్వీనర్, ఓబీసీ జాతీయ నాయకులు ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టంతో కాదు ఇష్టంతో చదవాలని అప్పుడే ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. గౌడ బాంధవులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులను గౌరవించి వారికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గోపా ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం చేస్తుందని, పేద పిల్లలకు చేయూతనిస్తూ విద్యా, వైద్యం, ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. ఆ దిశగా అనేక కార్యక్రమాలు చేస్తూ గౌడ జాతి అభివృద్ధిపై ఇంటలెక్చువల్ అంతా కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ జనరేషన్ ఇంటర్నేషనల్ స్థాయికి ఎదగాలని అభిలాషించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ఎసిపి నాగయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఎలాంటి మీడియా మరియు ఆంటీ ఎలిమెంట్స్ జోలికి పోకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. మేము కష్టపడ్డట్టు మీరు కష్టపడకుండా ఇష్టంగా చదివి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా 100 మంది విద్యార్థులకు రూ 2,000 నగదు మెమోంట్ శాలువాతో సర్టిఫికెట్ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ గౌడ్ మధుసూదన్ గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్ హనుమకొండ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, అధ్యక్షులు డాక్టర్ చిర్రా రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ గౌడ్ , రామగొని సుధాకర్ గౌడ్ , తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, మండ శ్యామ్ గౌడ్, పోశాల మల్లికార్జున్ గౌడ్, భద్రయ్య గౌడ్, లింగమూర్తి గౌడ్, గణేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ కొండ నరేందర్ గౌడ్ అంబాల సూర్యనారాయణ గౌడ్, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## మరిపెడ నూతన కార్ యూనియన్ కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిజూన్ 1 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని తెలంగాణ కార్ ట్రావెల్స్ యూనియన్ సభ్యులు నూతనంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఏకగ్రీవంగా మళ్లీ అధ్యక్షునిగా గుండగాని వెంకన్నను ఎన్నుకోవడం జరిగింది ఉప అధ్యక్షునిగా దొంతర బోయిన వెంకన్న గెలిచారు అదే విధంగా కోశాధికారిగా సురబోయిన ప్రవీణ్ కుమార్ గెలిచారు కార్యదర్శిగా పెసర కరుణాకర్ సలహాదారుడిగా గుగులోతు రవి నీ కమిటీలోకి తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కార్ యూనియన్ ని నమ్ముకునే జీవిస్తున్నాము ఎవరికి ఏ ఇబ్బంది అయినా ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఉంటూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా సహాయ సహకారాలు అందిస్తూ జీవిస్తున్నాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ టాక్సి ను తగ్గించింది అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా మా టాక్సీ కార్మికుల విషయంలో పునర్ ఆలోచించాలి టాక్సీ తగ్గించాలి అన్నారు మా కమిటీ సభ్యులతో పాటు మా సభ్యుల అందరికీ గౌరవ అధ్యక్షునిగా గుండగాని వెంకన్న, దోనేపెల్లి వెంకన్న ను నిర్ణయించడం జరిగింది అలాగే కమిటీ సభ్యులుగా ఐదుగురిని తీసుకోవడం జరిగింది. గూగులోత్ దస్రు నాయక్, బయ్య లింగయ్య, గుండగాని వెంకన్న, గూగులోత్ వీరన్న, బోనగిరి శ్రీకాంత్, ను కమిటీలోకి తీసుకోవడం జరిగింది ఈ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## తార్నాక డివిజన్ బిజేపీ ప్రధాన కార్యదర్శిగా మాడ ప్రమోద్ కుమార్



**సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 1 ..** తార్నాక డివిజన్ బిజేపీ ప్రధాన కార్యదర్శిగా లాలాపేట్ వినోభానగర్ కు చెందిన మాడ ప్రమోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం లాలాపేట్ కార్తీక్ గార్డెన్లో నిర్వహించిన బిజేపీ డివిజన్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమంలో ప్రమోద్ ను నియమిస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఘర్షమోహన్, మహేష్, సీఆర్. సంతోష్ పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

– తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేరుకలను విజయవంతం చేయండి

– తెలంగాణ ఉద్యమకారులు జి నీలప్ప ముదిరాజ్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సాక్ష్యం, జూన్ 1...** ఎందరో త్యాగాల వల్ల ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్క తెలంగాణ వాది ఎక్కడ ఉన్న అమరవీరులకు నివాళులర్పించి తెలంగాణ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ కోరారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ వద్ద శ్రీ సాయి రియల్ ఎస్టేట్ నిర్వాహకులు, తెలంగాణ ఉద్యమకారులు జి నీలప్ప ముదిరాజ్ తన బృందంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు జి.నీలపా ముదిరాజ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాటం చేసి వారు వీర మరణం పొంది మనకు స్వరాష్ట్రాన్ని తెచ్చి పెట్టిన తెలంగాణ అమరవీరులకు ఈ ఒక్క రోజైనా వారికి మనస్ఫూర్తిగా నివాళులర్పించారని కోరారు. కావున నేడు ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నారాయణపేట క్రాస్ రోడ్ లో నిర్వహించే జాతీయ జెండా ఆవిష్కరణలో పెద్ద ఎత్తున తెలంగాణ వాదులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జి నీలప్ప ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు జి. నీలప్ప ముదిరాజ్, కర్రెం కృష్ణ, నాగిరెడ్డి, ప్రకాష్, అవినాష్,మల్లేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సినీ డైరెక్టర్ ఎస్వి కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గండికోట విజయకుమార్





**సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 1...** సినీ సెన్సేషనల్, ఫ్యామిలీ డైరెక్టర్ ఎస్.వీ.కృష్ణారెడ్డి బర్త్ డే సందర్భంగా ఫిలిం నగర్ కల్చర్ క్లబ్ (ఎఫ్ ఎన్ సిసి)లో సినీ నటులు శివాజీ రాజా,గండికోట విజయ్ కుమార్, ఓర్సు శేఖర్ లు ఎస్వీ.కృష్ణా రెడ్డికి పూలమాలలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ వి కృష్ణారెడ్డి జన్మ దినోత్సవ సందర్భంగా తార్నాక డివిజన్ మానికేశ్వరి నగర్ నుంచి గండికోట విజయకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తరలి వెళ్లి ఆయనకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఆర్ కిషోర్ జన్మదిన వేడుకలు



**అలంపూర్ డివిజన్ సాక్ష్యం, జూన్ 1...** అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ చౌరస్తా లోని కిషోర్ కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ సలహా దారుడు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.కిషోర్ జన్మదిన వేడుక నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ..కిషోర్ ఇలాంటి జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి ఆయుష ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ రాజకీయ జీవితంలో మీరు ఇంకా ఎన్నో పదవులు ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆభగవంతుడిని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్,దళిత జర్నలిస్టుల ఫోరం సలహాదారు పాల్వాయి రంజిత్ కుమార్, జర్నలిస్టులు ఏ.శాంతి రాజు,జూలకల్లు బుచ్చన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం వాయిదా

**నిజామాబాద్ కలెక్టరేట్, (సాక్ష్యం, జూన్ 1...** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. తిరిగి జూన్ 09వ తేదీ నుండి ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.



# ఫైనల్‌కు దూసుకెళ్లిన పంజాబ్ కింగ్స్

## ముంబైపై 5 వికెట్ల తేడాతో విజయం

## శ్రేయస్ అయ్యర్ విధ్వంసకర బ్యాటింగ్



ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పోరాటం ముగిసింది. పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన క్వాలిఫయర్-2లో సమష్టిగా విఫలమైన ముంబై ఇండియన్స్ 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం జరిగే టైటిల్ ఫైట్‌లో మరోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో తలపడనుంది. శ్రేయస్ అయ్యర్(41 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్)విధ్వంసకర బ్యాటింగ్‌తో పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), తిలక్ వర్మ(29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44)లతో పాటు నమన్ ధీర్(18 బంతుల్లో 7 ఫోర్లతో 37) రాణించారు. పంజాబ్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, మార్కస్ స్టోయినీస్, విజయ్‌కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 19 ఓవర్లలో 207 పరుగులు చేసి గెలుపొందింది. శ్రేయస్ అయ్యర్‌తో పాటు నెహాల్ వధేరా(29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48), జోష్ ఇంగ్లీస్(21 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38) రాణించారు. ముంబై బౌలర్లలో అశ్వని కుమార్ రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు. పంజాబ్ తాజా విజయంతో అభిమానులు ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్‌ను చూడనున్నారు. 204 పరుగుల లక్ష్యచేధనలో పంజాబ్ కింగ్స్‌కు శుభారంభం దక్కలేదు. ట్రెంట్ బౌల్ట్ వేసిన మూడో ఓవర్‌లోనే ఓపెనర్ ప్రభ్‌సిమ్రా సింగ్(6) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన జోష్ ఇంగ్లీస్, మరో ఓపెనర్ ప్రియాన్ష్ దూకుడుగా ఆడారు. జోష్ ఇంగ్లీస్ వచ్చి రావడంతోనే వరుసగా రెండు బౌండరీలు బాదగా.. ప్రియాన్ష్ ఆర్య ఓ ఫోర్, సిక్సర్‌తో బ్యాట్‌కు పనిచెప్పాడు. బుమ్రా వేసిన ఐదో ఓవర్‌లో జోష్ ఇంగ్లీస్ రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లు బాది 20 పరుగులు పిండుకున్నాడు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని అశ్వని కుమార్ విడదీసాడు. ప్రియాన్ష్ ఆర్యను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 42 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శ్రేయస్ అయ్యర్ రాగా.. జోష్ ఇంగ్లీస్‌ను హార్దిక్ పాండ్యా కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. నెహాల్ వధేరాతో కలిసి అయ్యర్ జట్టును ఆదుకున్నాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ.. లూజ్ బాల్స్‌ను బౌండరీకి తరలించింది. రీస్ టోప్లీ వేసిన 13వ ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ హ్యాట్రిక్ సిక్స్‌లు బాదాడు. నెహాల్ వదేరా కూడా పోటాపడి బౌండరీలు బాదడంతో పంజాబ్ స్కోర్ పరుగెత్తింది. హాఫ్ సెంచరీకి చేరువైన నెహాల్ వధేరాను అశ్వని కుమార్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 84 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శశాంక్ సింగ రాగా.. శ్రేయస్ అయ్యర్ 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా స్టన్నింగ్ త్రోకు శశాంక్ సింగ్ రనౌటయ్యాడు. బుమ్రా వేసిన 18వ ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ బౌండరీ సాయంతో 8 పరుగులు రాబట్టాడు. దాంతో చివరి 12 బంతుల్లో పంజాబ్ విజయానికి 23 పరుగులు అవసరమయ్యాయి. అశ్వని కుమార్ వేసిన 19వ ఓవర్‌లో శ్రేయస్ అయ్యర్ నాలుగు సిక్స్‌లు బాది పంజాబ్ కింగ్స్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ ఓవర్‌లో అశ్వని కుమార్ నో బాల్ వేయడం పంజాబ్‌కు కలిసొచ్చింది. కాగా ఈ ఓటమితో హార్దిక్ పాండ్యా తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయాడు. భారీ సిక్సర్‌తో శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ ముగించిన వెంటనే మైదానంలో కుప్పకూలిన హార్దిక్ పాండ్యా భావోద్వేగానికి గురయ్యాడు. తన కన్నీళ్లను చేతులతో దాచుకున్నాడు. టైటిల్ గెలిచే అవకాశం రెండడుగుల దూరంలో చేజారడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. హార్దిక్ పాండ్యాను స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, పంజాబ్ కింగ్స్ ప్లేయర్ మార్కస్ స్టోయినీస్ ఓదార్చారు. ఈ ఓటమితో ముంబై జట్టు మొత్తం తీవ్ర నిరాశకు గురైంది. టీమ్ ఓనర్స్ నుంచి సపోర్ట్ స్టాఫ్, ఆటగాళ్లంతా నిరాశలో కూరుకుపోయారు. ధారళంగా పరుగులిచ్చిన యువ పేసర్ అశ్వని కుమార్‌ను జస్‌ప్రీత్ బుమ్రా ఓదార్చాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్, ఓనర్స్ ఆనందంతో ఎగిరి గంతేసారు. ప్రస్తుతం ఇరు జట్ల రియాక్షన్స్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

### బౌలింగ్ వైఫల్యమే మా ఓటమిని శాసించింది

### ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

శ్రేయస్ అయ్యర్ అద్భుత బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అన్నాడు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేకపోయామని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ముంబై ఇండియన్స్ 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో ముంబై టోర్నీ నుంచి నిష్క్రమించగా.. పంజాబ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. బుమ్రా వైఫల్యం తమ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. గత మ్యాచ్‌ల తరహాలో బుమ్రా అద్భుతం చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. 'శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ చేసిన తీరు.. అతను రిస్క్ తీసుకున్న విధానం, ఆడిన షాట్స్ అద్భుతం. పంజాబ్ కింగ్స్ మెరుగ్గా బ్యాటింగ్ చేసింది. అయితే ఇది డిఫెండ్ చేసుకోగలిగే లక్ష్యమే. కానీ మా బౌలింగ్ యూనిట్ నుంచి ఆశించిన ప్రదర్శన రాలేదు. ఇలాంటి బిగ్ మ్యాచ్‌ల్లో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయడం చాలా ముఖ్యం. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు చాలా ప్రశాంతంగా ఆడారు. మమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టారు. దాంతో మా ప్రణాళికలను మేం సమర్థవంతంగా అమలు చేయలేకపోయాం. కెప్టెన్‌గా నేను కూడా తడబడ్డాను. మేం ఇంకాస్త మెరుగ్గా రాణించాల్సింది. సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయడం, సరైన సమయంలో సరైన బౌలర్‌ను ఉపయోగించడం వంటివి చేసుంటే ఫలితం మరోలా ఉండేది. బుమ్రా బౌలింగ్ విషయంలో ఏది సరైనదని కచ్చితంగా చెప్పలేం. 17వ ఓవర్ వేయించి ఉంటే మరి తొందరయ్యేది.(ఆ సమయంలో పంజాబ్ విజయానికి 4 ఓవర్లలో 41 పరుగులు అవసరమయ్యాయి) బుమ్రాకు పరిస్థితి తెలుసు. 18 బంతులే మిగిలి ఉన్నా అతను తనదైన శైలిలో బౌలింగ్ చేసి మా కోసం ఏదైన ప్రత్యేకంగా చేసేవాడు. దురదృష్టవశాత్తు అది ఈ రోజు జరగలేదు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.



# కోహ్లీ తన మనసు చెప్పిన ప్రకారమే నడుచుకున్నాడు

## సౌతాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్

విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. సౌతాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ కోహ్లీ రిటైర్మెంట్ వెనుక అసలు కారణాన్ని వెల్లడించాడు. కోహ్లీ తన మనసు చెప్పిన ప్రకారమే నడుచుకున్నాడని, అయితే టెస్టు క్రికెట్‌ను అతను చాలా మిస్ అవుతాడని డివిలియర్స్ అన్నాడు. గత కొన్నేళ్లుగా టెస్టుల్లో కోహ్లీ విఫలమవుతున్నాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లు 210 ఇన్నింగ్స్‌లలో 31 సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ మే 12న టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కీలకమైన ఇంగ్లండ్ టూర్ ముందు కోహ్లీ తీసుకున్న ఈ నిర్ణయం యావత్ క్రికెట్ ప్రపంచాన్నే నివ్వెరపరిచింది. ఇంకో మూడు, నాలుగేళ్లు టెస్టు క్రికెట్ ఆడగలిగే సత్తా ఉన్న కోహ్లీ.. ఇంత అర్ధంతరంగా రిటైర్మెంట్ ప్రకటించడంపై ఎన్నో రూమర్స్ వచ్చాయి. కానీ, రిటైర్మెంట్ వెనుక అసలు విషయం ఇప్పటి వరకు ఎవ్వరికీ తెలియలేదు. సౌతాఫ్రికా మాజీ ఆటగాడు, ఆర్సీబీ ఫ్యాన్స్ ఓన్ చేసుకున్న ప్లేయర్ ఏబీ డివిలియర్స్ కోహ్లీ రిటైర్మెంట్ వెనుక ఉన్న అసలు విషయాన్ని చెప్పేశాడు. కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నాడు.. అదే చేశాడని ఏబీడీ అన్నాడు. కానీ పోతూ పోతూ ఓ గొప్ప లెగసీని విడిచి పెట్టి వెళ్లాడని పొగడ్తలతో ముంచెత్తాడు."అతని మనస్సు ఏం చెప్పిందో దాన్ని బలంగా ఫాలో అయ్యాడు. క్రికెట్ కోసం అతను



ఎంతో చేశాడని నేను అనుకుంటున్నాను. కానీ టెస్టు క్రికెట్‌ను అతను కచ్చితం మిస్ అవుతాడు. అది మాత్రం చెప్పగలను. అదృష్టం కొద్దీ ఇంకా అతను మన కోసం క్రికెట్ ఆడుతూనే ఉన్నాడు" అని ముంబైలో విలేకర్లతో ఏబీ డివిలియర్స్ మాట్లాడాడు. గత నాలుగైదేళ్లుగా విరాట్ కోహ్లీ టెస్టుల్లో విఫలమవుతూనే వస్తున్నాడు. చివరి ఐదేళ్లలో కేవలం నాలుగు సెంచరీలు మాత్రమే చేశాడు. 55 ఉన్న కోహ్లీ యావరేజ్ 46కి పడిపోయింది. అవుట్ సైడ్ ఆఫ్ స్టంప్ మీదుగా వస్తున్న ప్రతీ బంతికీ అతను అవుట్ అవుతూనే వస్తున్నాడు. చివరి ఎనిమిది అవుట్‌లు కూడా అలానే జరిగినవే.. ముఖ్యంగా ఆస్ట్రేలియా సీజన్‌లో కూడా అదే విధంగా అవుటయ్యాడు. 36 సంవత్సరాల విరాట్ కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 210 ఇన్నింగ్స్‌లలో 46.85 యావరేజ్‌తో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. టెస్టుల్లో విరాట్ కోహ్లీ 254 హైయెస్ట్ స్కోర్ నమోదు చేశాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గావస్కర్ తర్వాత టెస్టుల్లో టీమిండియా తరఫున ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ నాలుగో ప్లేయర్‌గా నిలిచాడు.

# త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురానున్న ఐసీసీ

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ క్రికెట్ నిబంధనల్లో పలు కీలక మార్పులను తీసుకురానుంది. ప్రస్తుతం ఉన్న మూడు రూల్స్ సవరించాలని ఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బౌలింగ్ జట్టు సింగిల్ ఇన్నింగ్స్ లో రెండు బంతులు వాడటం, బౌండరీ లైన్ దగ్గర అందుకునే క్యాచులు , కంకషన్ సబ్ స్టిట్యూట్ వాడకం వంటి నిబంధనల్లో మార్పులు చేయాలని నిర్ణయించింది. రెడ్ అండ్ వైట్ బాల్ రెండూ ఫార్మట్లలోనూ ఈ మార్పులు జరుగుతాయి. టెస్టుల్లో జూన్ నుంచే, వన్డే ఫార్మాట్లో జులై నుంచి అమలు కానున్నాయి. ప్రస్తుతం వన్డేల్లో బౌలింగ్ జట్లు రెండు బంతులు



వాడుతున్నాయి. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50వ ఓవర్ వరకు రెండు బంతులు వాడుతూ బౌలింగ్ చేస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ నిబంధన మారుతుంది. ఇకపై ఈ రూల్ 35 ఓవర్ల వరకే ఉంటుంది. అంటే 34 ఓవర్లు ముగిసే వరకు ఇరు జట్లు రెండు బంతులను వాడుకుని బౌలింగ్ చేస్తారు. కానీ 35వ ఓవర్ తర్వాత 50వ ఓవర్ వరకు ఏదైనా ఒకటే బంతితో బౌలింగ్ చేయాలి. ఒకవేళ వర్షం వల్ల లేదా ఇతర కారణాల వల్ల మ్యాచ్ 35 ఓవర్లకు కుదించినట్లయితే ఇరు జట్లు కేవలం ఒక బంతితోనే బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు జులై 2న జరగనున్న శ్రీలంక బంగ్లాదేశ్ మ్యాచ్ నుంచే అమలు కానుంది. ఈ మార్పు వన్డే ఫార్మాట్ పై ప్రభావం చూపే అవకాశం కూడా ఉంది. క్రికెట్లో మరో కీలకమైన కంకషన్ సబ్ స్టిట్యూట్ రూల్ ను కూడా ఐసీసీ సవరించింది. మ్యాచ్ ప్రారంభం అవ్వకముందే ఇరు జట్లు ఐదేసీ సబ్ స్టిట్యూట్ ప్లేయర్ల జాబితా ఇవ్వాల్సి ఉంటుంది. దీనిలో ఒక వికెట్ కీపర్, ఒక్కో బ్యాటర్, పేస్ బౌలర్, స్పిన్నర్, ఆల్ రౌండర్ ఉండాల్సిందే. మ్యాచ్ ఆడుతుండగా ప్లేయర్ గాయపడి మైదానాన్ని వీడితే..ఇంకో ఆటగాడిని అతని స్థానంలో కంకషన్ గా తీసుకుంటారు. ఇలా కంకషన్ గా వచ్చిన ప్లేయర్ బౌలింగ్ లేదా బ్యాటింగ్ చేయవచ్చు. ఇక ఈ కొత్త నిబంధనలు జూన్ 11 నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రారంభం కానుంది. లార్డ్స్ వేదికగా ఈ ప్రతిష్టాత్మక మ్యాచులో ఆస్ట్రేలియా సౌతాఫ్రికా తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచులో నిబంధనలు మార్పులేవి ఉండటం లేదు. తాజా డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్లో ఈ సవరించిన నిబంధన అమలు చేయనున్నారు అలాగే రివ్యూ, బౌండరీ లైన్ వద్ద క్యాచ్స్ అంశాల్లోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం.

# ముంబై ఇండియన్స్‌పై అశ్విన్ ఫిక్సింగ్ ఆరోపణలు?

ఐపీఎల్‌లోనే సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్‌పై భారత మాజీ క్రికెటర్, సీఎస్‌కే వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఫిక్సింగ్ ఆరోపణలు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఓటమి ఖాయమనుకునే మ్యాచ్‌ల్లో కూడా ముంబై ఇండియన్స్ విజయం సాధిస్తుందని, ఆ జట్టుకు ఉన్నంత లక్ మరే జట్టుకు ఉండదని తాజాగా ఓ ఇంటర్వ్యూలో అశ్విన్ చెప్పుకొచ్చాడు. నేరుగా ఫిక్సింగ్ అనే పదం ఉపయోగించకున్నా.. ముంబై ఇండియన్స్ విషయంలో జరిగిన కొన్ని అసాధారణ సంఘటనలపై అతను అనుమానం వ్యక్తం చేశాడు. సీనియర్ జర్నలిస్ట్ విమల్ కుమార్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ముంబై ఇండియన్స్‌కు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఐపీఎల్ 2018 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా తాను ఉన్నప్పుడు



ముంబైతో జరిగిన మ్యాచ్‌లోని ఓ ఘటనను అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. ఆ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 13 ఓవర్లలో 80/తో కష్టాల్లో ఉన్నప్పుడు, అకస్మాత్తుగా ఫ్లడ్‌లైట్లు ఆగిపోయి 20 నిమిషాల బ్రేక్ వచ్చిందని, ఆ తర్వాత తిరిగి ఆట ప్రారంభమవగానే కీరన్ పొలార్డ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి స్కోరును 180-200 దాటించాడని తెలిపాడు. ఇలాంటి సంఘటనలు ముంబై ఇండియన్స్‌కు తరచుగా జరుగుతాయని అశ్విన్ సందేహం వ్యక్తం చేశాడు.'నేను ముంబై ఇండియన్స్ విషయంలో ఒక విషయాన్ని ప్రతిసారీ గమనించాను. 2018లో నేను పంజాబ్‌కు కెప్టెన్‌గా ఉన్నప్పుడు.. ముంబైతో జరిగిన మ్యాచ్‌లోఆ జట్టు 13 ఓవర్లలో ఐదు వికెట్లకు 80 ప్లస్ రన్స్ మాత్రమే చేసింది. ఆ సమయంలో ఆకస్మాత్తుగా ఫ్లడ్ లైట్స్ ఆగిపోయాయి. దాంతో 20 నిమిషాల బ్రేక్ లభించింది. ఆ తర్వాత కీరన్ పొలార్డ్ విధ్వంసకర బ్యాటింగ్ ముంబై స్కోర్‌ను 180-200 పరుగులు ధాటించాడు.
ముంబై ఇండియన్స్‌కు ఇలాంటి లక్ ఎప్పుడూ కలిసి వస్తుంది. అందరికి అదృష్టం ఉంటుంది. కానీ ముంబై ఇండియన్స్‌కు ఎప్పుడూ లక్ కలిసి వస్తుంది.
వారికి అంత అదృష్టం ఎలా కలిసి వస్తుందో తెలుసుకోవాలి.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కొందరు నెటిజన్లు ముంబై ఇండియన్స్‌పై అశ్విన్ ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే అశ్విన్ ఎక్కడా ఫిక్సింగ్ ఆరోపణలు చేయలేదు. కానీ అసాధారణ పరిస్థితుల్లో ఆ జట్టుకు కలిసొచ్చే విషయాలపై సందేహం వ్యక్తం చేశాడు. ఐపీఎల్‌లో 5 టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్‌పై తరుచూ ఫిక్సింగ్ ఆరోపణలు వినిపిస్తుంటాయి. ఆ జట్టు విజయాన్ని తట్టుకోలేని కొంతమంది అభిమానులు ఇలాంటి ప్రచారం చేస్తుంటారు.

# గిల్ పోస్ట్ ను రీషేర్ చేసిన పాండ్య

ఐపీఎల్ 2025 ఎలిమినేటర్ సందర్భంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా-గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మధ్య మైదానంలో చోటుచేసుకున్న సంఘటనలు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. మ్యాచ్ టాస్ నుండి మొదలైన ఈ ఉద్రిక్తతలు, హ్యాండ్‌షేక్‌కు సంబంధించిన విభేదాలు, గిల్ ఔటయ్యే సమయంలో హార్దిక్ తన భావోద్వేగాన్ని బహిరంగంగా ప్రదర్శించడమే కాకుండా, గిల్‌ను పట్టించుకోకుండా అతడిని దాటుకుని వెళ్లడం వంటి ఘటనలు వీరిద్దరి మధ్య ఏదో గొడవ జరిగిందని అభిమానుల్లో అనుమానాలు కలిగించాయి. అయితే, మ్యాచ్ అనంతరం గిల్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరిలో "ప్రేమ తప్ప మరేమీ లేదు" అని రాసి హార్దిక్‌కు అంకితం చేయగా, హార్దిక్ కూడా అదే స్టోరీను "ఎల్లప్పుడూ శుభ్మా బేబీ" అనే పదాలతో రీ-షేర్ చేసి, విభేదాలన్నీ కేవలం ఊహాగానాలే అన్న విషయం స్పష్టంగా చెప్పారు. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు వస్తే, ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ ఎలిమినేటర్‌లో ముంబై ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్‌పై 20 పరుగుల తేడాతో విజయం సాధించి అద్భుతంగా తలెత్తింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు, జానీ బెయిర్‌స్టో (22 బంతుల్లో 47), రోహిత్ శర్మ (50 బంతుల్లో 81బీ తొమ్మిది ఫోర్లు, నాలుగు సిక్సర్లు), సూర్యకుమార్ యాదవ్ (20 బంతుల్లో 33), తిలక్ వర్మ (11 బంతుల్లో 25), హార్దిక్ పాండ్యా (తొమ్మిది బంతుల్లో 22 నాటౌట్)ల ఆటతీరు తో 228/5 స్కోరు చేసింది. ఈ స్కోరు వెంబడి గుజరాత్ బౌలర్లలో సాయి కిషోర్ (2/42), ప్రసిద్ధ్ కృష్ణ (2/53) మాత్రమే కొంత ప్రభావం చూపగలిగారు. అనంతరం లక్ష్యచేధనలో గిల్ తొందరగా ఔట్ అయినప్పటికీ, సాయి సుదర్శన్ (49 బంతుల్లో 80), వాషింగ్టన్ సుందర్ (24 బంతుల్లో 48), కుశాల్ మెండిస్ (10 బంతుల్లో 20) మంచి ప్రయత్నం చేసినా, ముంబై బౌలర్ల బలమైన డెత్ ఓవర్ బౌలింగ్‌కి తలవంచి 208/6తో పరిమితమయ్యారు. ఈ విజయంతో ముంబై ఇండియన్స్ ఈ రోజు అహ్మదాబాద్‌లో పంజాబ్ కింగ్స్‌తో క్వాలిఫయర్ 2లో తలపడనున్నది. ఆ మ్యాచ్‌లో విజయం సాధిస్తే జూన్ 3న ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఎదుర్కొననుంది. మొత్తంగా చూస్తే, మైదానంలోని ఉద్రిక్తతలూ, సోషల్ మీడియాలో జరిగిన ప్రేమ ప్రదర్శనలూ, ఉత్కంఠభరితమైన మ్యాచ్ ఫలితమూ ఐపీఎల్ 2025 ఎలిమినేటర్‌ను ప్రేక్షకులకు మరపురాని అనుభూతిగా మార్చాయి.



# ఘనంగా దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

సకుటుంబంగా చూసే ఎన్నో చిత్రాలను రూపొందించి తెలుగు చిత్ర పరిశ్రమకు మర్చిపోలేని ఘన విజయాలు అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. 32 ఏళ్ల కెరీర్ లో 42 ఎవర్ గ్రీన్ మూవీస్ రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకల్ని హైదరాబాద్ ఎఫ్ఎన్ సీసీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఆమని, ఇంద్రజ, లయ, అలీ, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, బ్రహ్మానందం, చంద్రబోస్, రవళి, రాజేంద్రప్రసాద్, రోజా, మురళీమోహన్, బండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ – నన్ను హీరోగా నిలబెట్టిన పిల్లర్స్ లాంటి దర్శకులు ఇద్దరు ...ఒకరు ఈవీవీ సత్యనారాయణ, మరొకరు ఎస్వీ కృష్ణారెడ్డి. ఘటోత్కచుడు చిత్రంలో అర్జునుడిగా నటించాను. అది మా కాంబినేషన్ లో మొదటి సినిమా. ఆ తర్వాత వినోదం, ఎగిరే పావురమా, ఆహ్వానం..ఇలా పది చిత్రాలు చేశాను. నేను హీరోగా ఎదిగేందుకు ఆయన సినిమాలన్నీ ఎంతో ఉపయోగపడ్డాయి. అన్నారు.

నటుడు అలీ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారు, అచ్చిరెడ్డి గారు చేసిన ఎన్నో చిత్రాల్లో నేను నటించాను. నా జీవితంలో యమలీల సినిమా ఎప్పటికీ మర్చిపోలేను. స్నేహానికి వీరిద్దరూ మారుపేరు. నాలాగే ఎంతోమంది నటీనటుల కెరీర్ లను నిలబెట్టిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నా. అన్నారు.

నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ – నా నట జీవితం యమలీలకు ముందు యమలీల తర్వాత అని చెప్పుకోవాలి. ఆ సినిమాలో తోట రాముడిగా నాకు మంచి పేరు వచ్చింది. ఎస్వీ కృష్ణారెడ్డి గారి చిత్రాల్లో నటించడం మర్చిపోలేని అనుభవం. అన్నారు.

లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారు మా కుటుంబంలో పెద్ద లాంటి వారు. ఆయన నాకు ఎన్నో అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించారు. సినిమాలోని అన్ని పాటలు రాసే అవకాశం కూడా ఎస్వీ కృష్ణారెడ్డి కల్పించారు. మా కుటుంబం ఆయనను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. అన్నారు.

నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారి గురించి మాట్లాడితే నా తండ్రి గురించి మాట్లాడినట్లు ఉంటుంది. నాకు యాక్టింగ్ రాకున్నా వినోదం సినిమాలో అవకాశం ఇచ్చి ప్రోత్సహించారు. ఇండస్ట్రీలో ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో నేర్పించారు. అలా నటుడిగా కొనసాగి పవన్ కల్యాణ్ గారి వల్ల నిర్మాతను అయ్యాను. నా జీవితం ఊహించని విధంగా మారిపోయింది. అన్నారు.



నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారు పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. మా ఇంట్లో ఇవాళ ఇంపార్టెంట్ వేడుక ఉన్నా ఇక్కడికి వచ్చాను. కృష్ణారెడ్డి గారి పుట్టినరోజు ఈవెంట్ లో పాల్గొనక పోతే తప్పుచేసిన భావం కలుగుతుంది. ఆయనతో మాకున్న అనుబంధం అలాంటిది. కృష్ణారెడ్డి గారు, అచ్చిరెడ్డి గారు రామలక్ష్మణుల లాంటి వారు. అన్నారు.

నటి లయ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారి దర్శకత్వంలో పనిచేసే అవకాశం నాకు దక్కడం ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పుడు మళ్లీ అవకాశం ఉంటే ఆయన దర్శకత్వంలో నటించాలని ఉంది. అన్నారు.

నటి ఇంద్రజ మాట్లాడుతూ – నేను ఏ వేదిక మీద మాట్లాడినా ముందు ఎస్వీ కృష్ణారెడ్డి గారికి థ్యాంక్స్ చెప్పే మాట్లాడుతా. ఆయన లేకుంటే నాకు ఇంద్రజ అనే పేరు లేదు, హీరోయిన్ గా కెరీర్ లేదు. దేవుడు నా కోసం పంపిన ఏంజెల్ కృష్ణా రెడ్డి గారు అనుకుంటాను. అన్నారు.

నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ – దర్శకుడు కేవీ రెడ్డి గారిని ఎస్వీ కృష్ణారెడ్డి స్ఫూర్తిగా తీసుకున్నాడు. దర్శకరత్న దాసరి గారికి ఏకలవ్య శిష్యుడిని అని ఎస్వీ చెప్పుకునే వారు. ఎస్వీ కృష్ణారెడ్డిని నువ్వు డైరెక్టర్ అవుతావు అని ఎంకరేజ్ చేశా. మా కాంబినేషన్ లో గొప్ప చిత్రాలు రూపొందించాడు. మా మూవీస్ లో చేసిన కుటుంబమంతా దాదాపు 40 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతుండటం గర్వంగా ఉంది. వాళ్లంతా మా ఎస్వీ బర్త్ డే వేడుకలకు రావడం సంతోషాన్నిస్తోంది. అన్నారు.

నటుడు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ – కుటుంబ కథా చిత్రాలను రూపొందించి ఇండస్ట్రీకి స్ఫూర్తిగా నిలిచారు ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఆయన ఒక చిన్న సినిమా తీసినా అది చాలా పెద్ద విజయాన్ని అందుకునేది. ఈ రోజు ఆయన పుట్టినరోజు వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎంతో ఎమోషనల్ గా మాట్లాడుతుడటం ఎస్వీ కృష్ణారెడ్డి గారి మంచితనానికి, గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. అన్నారు.

నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణా రెడ్డి ఎదుగుదలను చూసి ఎంతో గర్వపడిన వ్యక్తిని నేను. ఒకదానితో మరొకటి సంబంధం లేకుండా ఎన్నో గొప్ప చిత్రాల రూపొందించారు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆ సినిమాల గురించి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు మాట్లాడుకుంటారు. ఈ రోజు ఎస్వీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్నారు.

నటి ఆమని మాట్లాడుతూ – ఇండస్ట్రీలో హీరోయిన్ గా నాకు జన్మనిచ్చింది ఈవీవీ గారు అయితే పెంచింది ఎస్వీ కృష్ణారెడ్డి గారు. ఆయన దర్శకత్వంలో నేను నటించిన శుభలగ్నం మూవీ గురించి ఇప్పటికీ ప్రేక్షకులు అడుగుతుంటారు. ఆయన దర్శకత్వంలో నటించడం అదృష్టంగా భావిస్తున్నా. అన్నారు.

నటి రోజా మాట్లాడుతూ – ఎస్వీ కృష్ణారెడ్డి గారి దర్శకత్వంలో చేసిన శుభలగ్నం మూవీ నా కెరీర్ లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. భర్తను కోటి రూపాయలకు అమ్మే అలాంటి ఘటనలు ఈ రోజు సమాజంలో జరుగుతున్నాయి. అంటే ఎంత ఫార్వార్డ్ గా కృష్ణారెడ్డి గారి క్రియేటివిటీ ఉందో ఊహించుకోవచ్చు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అన్నారు.

దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ – ఎందరో మహానుభావులు. వాళ్లందరికీ నా తరుపున నమస్కారాలు చెబుతున్నా. నేను ఈ ప్రతిభావంతులకు అవకాశాలు ఇచ్చానని చెబుతున్నారు. కానీ వాళ్లు స్వతహాగా మంచి టాలెంట్ ఉన్నవారు. నా మూవీస్ ద్వారా వారి ప్రతిభ ప్రేక్షకులకు మరింతగా తెలిసింది. అంతేగానీ నేను వారికి ప్రత్యేకంగా చేసిందేమీ లేదు. నన్ను మొదటినుంచీ ప్రోత్సహిస్తూ, నా వెంటే అండగా నిలబడిన అచ్చిరెడ్డి గారికి నేను కృతజ్ఞతలు చెప్పుకుంటాను. అలాగే హీరోగా నటించి నా మొదటి మూవీకి అవకాశం ఇచ్చిన రాజేంద్రప్రసాద్ గారికి థ్యాంక్స్. అన్నారు.



## సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన హీరో సుధీర్ బాబు అండ్ 'జటాధర' టీమ్

**మే31 లెజెండ్రీ సూపర్‌స్టార్ కృష్ణ జయంతి. ఈ సందర్భంగా 'జటాధర' చిత్ర యూనిట్ ఈ ఐకానిక్ యాక్టర్‌కు హృదయపూర్వకంగా నివాళులు అర్పించింది. కృష్ణ తిరుగులేని చరిష్మా, లార్జర్ దేన్ లైఫ్ స్క్రీన్ ప్రెజన్స్ టీమ్‌కి స్ఫూర్తినందిస్తూ వారికి సృజనాత్మకతంగా ముందుకు వెళ్లటానికి తోడ్పాడునందిస్తోంది.**

తెలుగు వెండితెరపై దేవుడికి, తుపానుగా,సినిమా ప్రపంచంలో శాశ్వతమైన ప్రభావితాన్ని చూపించిన శక్తిగా లెజెండీ యాక్టర్ సూపర్‌స్టార్ కృష్ణను 'జటాధర' చిత్రయూనిట్ స్మరించుకుంది. తమ కథలను ఈ ప్రపంచానికి అందించటానికి కృషి చేస్తోన్న ఈ జట్టుకు ఆయన చూపిన దారి మార్గదర్శకత్వంగా నిలుస్తోంది.

'హ్యాపీ బర్త్‌డే టు ది కింగ్ ఆఫ్ చర్మిష్మా' అంటూ సినీ పరిశ్రమపై ఆ లెజెండ్రీ నటుడి చిరస్మరణీయ ప్రభావాన్ని శ్లాఘించింది.

ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న 'జటాధర' సినిమా షెడ్యూల్ చిత్రీకరణను పూర్తి చేసుకుంది.ఈ చిత్రం నటీనటులు, టెక్నీషియన్స్ సినీ ప్రయాణంలో మైల్‌స్టోన్ మూవీగా నిలిచిపోనుంది.

పాన్ ఇండియా మూవీగా సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'ను తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్నారు. సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సి నటిస్తోన్న ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తున్నారు. అక్షయ్ క్రేజీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా, దివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భవానీ గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా జటాధర సినిమా తెరకెక్కుతోంది. చిత్రీకరణను పూర్తి చేసుకున్న జటాధర చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను ప్రారంభించింది. అభిమానులు, ప్రేక్షకులకు ఈ సినిమా ఓ గొప్ప అనుభూతినిచ్చేలా రూపొందుతోంది.

## డైలాగ్ కింగ్ సాయి కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'చౌకీదార్' నుంచి గుండెను కదిలించే 'నాన్న' పాట విడుదల

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ప్రస్తుతం ఏ చిత్రంలో నటిస్తే ఆ చిత్రం బ్లాక్ బస్టర్ అవుతున్న సంగతి తెలిసిందే. గత ఏడాది ఆయన నటించిన సినిమాలన్నీ కూడా బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. ఇక ఆయన నటించిన కమిటీ కుర్రోళ్లు, లక్కీ భాస్కర్, సరిపోదా శనివారం, మెర్సీ కిల్లింగ్ వంటి చిత్రాలకు గద్దర్ అవార్డులు కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అలాంటి సాయి కుమార్ ప్రస్తుతం తెలుగు, కన్నడ భాషల్లో 'చౌకీదార్' అనే సినిమాను చేస్తున్నారు. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్,



ధన్యా రమ్యకుమార్ జంటగా నటిస్తున్నారు. 'చౌకీదార్' మూవీని వీఎస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద డా. కల్లహల్లి చంద్ర శేఖర్ నిర్మిస్తుండగా.. చంద్రశేఖర్ బండియప్ప తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఎమోషనల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నాన్న గొప్పదనం చాటి చెప్పేలా గుండెను పిండేసేలా ఓ చక్కటి బాణీని అందించారు. నాన్నా అంటూ సాగే ఈ పాటను సంతోష్ వెంకీ రచించగా.. విజయ్ ప్రకాష్ ఆలపించారు. సచిన్ బస్రూర్ అందించిన బాణీ అయితే ప్రతీ ఒక్కరినీ కదిలించేలా ఉంది. తండ్రి త్యాగాల్ని, మోసే బాధ్యతల్ని, చూపించే ప్రేమను చాటేలా పాటను రచించారు. ఇక లిరికల్ వీడియో చూస్తుంటే సాయి కుమార్ తండ్రిగా మరోసారి ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉన్నారు. పృథ్వీ అంబర్, సాయి కుమార్ మధ్య మంచి ఎమోషనల్ సీన్స్ ఉండేట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించనున్నారు.



## సంగీత్ శోభన్ మిస్టరీ ఎంటర్‌టైనర్ 'గ్యాంబ్లర్స్' ట్రైలర్ విడుదల

మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో కథానాయకుడిగా అందరి హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న యూత్‌ఫుల్ క్రేజీ హీరో సంగీత్ శోభన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కేసీఆర్ ఫేమ్ రాకింగ్ రాకేష్ పృథ్వీరాజ్ బన్ను, సాయి శ్వేత, , జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు ఈ సినిమాను రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్ మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత రాజ్ కుమార్ బృందావనం మాట్లాడుతూ " గతంలో మా సంస్థలో ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో 'శ్రీవల్లి' అనే సినిమాను నిర్మించాం. తాజాగా మరో వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో తాజాగా 'గ్యాంబ్లర్స్' చిత్రాన్ని నిర్మించాం. సినిమాలో అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయి. మాస్ అండ్ క్లాస్ ఎంటర్‌టైనర్‌గా అందరి మనసులను ఈ చిత్రం దోచుకుంటుంది' అన్నారు. మరో నిర్మాత సునీత మాట్లాడుతూ "యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. మా సంస్థ నుంచి రాబోతున్న మరో వైవిధ్యమైన చిత్ర. మా బ్యానర్ నుంచి కొత్త కాన్సెప్ట్‌లు చిత్రాలు అందించాలన్నదే మా లక్ష్యం. ఈ సినిమాలో డిఫరెంట్ సంగీత్ శోభన్‌ను చూడబోతున్నారు. ఆయన పర్‌ఫార్మెన్స్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. సినిమాలోని ప్రతి పాత్ర, ప్రతి అంశం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంటుంది. నూతన ప్రతిభను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో మా బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నాం. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నైజాంలో విడుదల చేస్తున్నాం. ఆదిత్య మ్యూజిక్ ద్వారా మా పాటలను విడుదల చేశాం' అన్నారు. దర్శకుడు కేఎస్‌కే చైతన్య మాట్లాడుతూ " ఈ చిత్ర కథ చెప్పగానే నిర్మాతలు ఎంతో ఎక్సైట్ అయ్యారు. ఫుల్ ప్యాకేజీలా ఈ సినిమా ఉంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉంటాయి. కామెడీ, గ్లామర్, మిస్టరీ కలబోతగా ఈ సినిమా ఉంటుంది. సినిమా చూస్తున్నంత సేపు ఓ కొత్త లోకంలో ఉంటారు. సరికొత్తగా ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాం. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ పర్‌ఫార్మెన్స్ పొటెన్షియాలిటీని చూడబోతున్నారు అన్నారు.

## రాజ్‌తరుణ్-విజయ్ మిల్టన్ తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంలో ముఖ్యపాత్రలో నటించనున్న 'ప్రేమిస్తే' భరత్

రఫ్ నోట్ ప్రొడక్షన్ పతాకంపై రాజ్ తరుణ్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ద్విభాషా చిత్రంలో 'ప్రేమిస్తే' భరత్ కీలక పాత్రను పోషించనున్నాడు. దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది.




కాదల్, పట్టియల్, కాలిదాస్ వంటి చిత్రాలలో తన విభిన్న నటనతో పేరు తెచ్చుకున్న భరత్, ఈ సినిమాలో ఎమోషనల్ అండ్ ఎనర్జీ నండిన పాత్రను పోషిస్తున్నాడు. కథను ముందుకు నడిపించే కీలక పాత్రగా భరత్ కనిపించనున్న ఈ పాత్ర అందర్ని అలరించే విధంగా ఉంటుంది. తమిళ ప్రేక్షకులతో పాటు, తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న భరత్ చేరికతో ఈ ద్విభాషా చిత్రానికి పాన్ సౌత్ ఇండియన్ రేంజ్ వచ్చినట్లు అయింది. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ:"భరత్ ఎంతో నిబద్ధత గల నటుడు. ఈ సినిమాలో ఆయన పోషిస్తున్న పాత్ర కథలో ఎంతో ఇంపార్టెంట్ పాత్ర. కథను మలుపు త్రిప్పే ఈ పాత్ర ఆయన కెరీర్‌కు కూడా ఎంతో ప్లస్ అయ్యే విధంగా ఉంటుంది. ఈ సినిమాలో ఇప్పటికే ఆసక్తికరమైన తారాగణం భాగమవుతోంది – నటుడు ఆరి తన కెరీర్‌లో తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతుండగా, రాజ్ తరుణ్ తమిళంలోకి అడుగుపెడుతున్నారు. అలాగే, సంగీత దర్శకుడు పాల్ డబ్బా నటుడిగా పరిచయమవుతున్నారు. ఇప్పుడు భరత్ చేరికతో ఈ కాంబినేషన్ మరింత బలపడింది.

## యూనిక్ స్టార్ నిఖిల్, భరత్ కృష్ణమాచారి, పిక్సెల్ స్టూడియోస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభు' నుంచి నిఖిల్ బర్త్ డే సందర్భంగా మ్యాసీవ్ ఎపిక్ పోస్టర్ రిలీజ్- త్వరలో టీజర్ రిలీజ్

యూనిక్ స్టార్ నిఖిల్ 'కార్తికేయ 2' పాన్ ఇండియా స్థాయి విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఇప్పుడు మరో పాన్ ఇండియా వెంచర్ 'స్వయంభు'తో వస్తున్నాడు, ఇది అతని 20వ మైల్ స్టోన్ మూవీ. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్-స్కేల్ హిస్టారిక్ యాక్షన్ ఎపిక్ మూవీ ప్రస్తుతం నిర్మాణంలో వుంది. ఈ చిత్రంలో నిఖిల్ మునుపెన్నడూ చూడని అవతార్ లో ఒక లెజెండరీ యోధునిగా కనిపిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ని టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో పాన్-ఇండియా విజన్ తో రూపొందిస్తున్నారు.

స్వయంభు టీం నిఖిల్ పుట్టినరోజున పవర్ ఫుల్ పోస్టర్ ని



రిలీజ్ చేశారు. నిఖిల్, సంయుక్త యుద్ధ నేపథ్యంలో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. నిఖిల్ యుద్ధం మధ్యలో కత్తి పట్టుకుని యోధుడిలా పవర్ ఫుల్ గా కనిపించారు. అతని పక్కన, సంయుక్త విల్లు బాణంతో నిలబడి టార్గెట్ ని చేరుకున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ పోస్టర్ సినిమా గ్రాండ్ స్కేల్ ని ప్రజెంట్ చేస్తోంది. బ్యాక్ డ్రాప్ లో సెంగోల్ చాలా ఆసక్తికరంగా వుంది.

సెంగోల్ శక్తి, ధర్మానికి చిహ్నం. ప్రాచీన రాజ్యాల నుండి భారతదేశ స్వాతంత్ర్యం వరకు, సెంగోల్ ఎంతో ప్రాముఖ్యత వుంది. మన ప్రాచీన చరిత్ర ప్రకారం, శ్రీ రాముడు సెంగోల్‌ను నీతిమంతమైన పాలనకు చిహ్నంగా అందుకున్నారు, ఇది న్యాయమైన నాయకత్వానికి ఉదాహరణగా నిలిచింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశ గొప్ప వారసత్వానికి నివాళులర్పిస్తూ కొత్త పార్లమెంట్ భవనంలోని స్పీకర్ సీటు దగ్గర సెంగోల్‌ను ప్రతిష్టించారు.ఇప్పుడు, స్వయంభు ఈ శక్తివంతమైన నేపథ్యాల చుట్టూ అద్భుతమైన కథతో వస్తోంది. రాబోయే టీజర్ ఈ ఎక్సయిటింగ్ వరల్డ్ ని మరింత రివిల్ చేయనుంది.

## 'పాడేరు 12వ మైలు' జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ రిలీజ్ !!!

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్ , కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎస్. కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్ గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్ గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ మైలు' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ ఎస్. కె మాట్లాడుతూ... నా స్నేహితుడు త్రినాధ్ నిర్మాతగా నేను డైరెక్టర్ గా మీ ముందుకు పాడేరు 12వ మైలు సినిమాతో వస్తున్నాను.జూన్ 6 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల కానుంది, సత్యం రాజేష్, ప్రభాకర్, శ్రవణ్ అందరూ నాకు బాగా సపోర్ట్ చేశారు. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మొదకొండమ్మ తల్లి ఆశీస్సులతో ఈ సినిమాను ముందుకు తీసుకొని వెళుతున్నాము. పొలిమేర , పొలిమేర 2 తరువాత సత్యం రాజేష్ నటించిన పాడేరు 12వ మైలు సినిమా సస్పెన్స్ అండ్ లవ్ ఎలెమెంట్స్ తో రాబోతోంది, మాకు సపోర్ట్ చేస్తున్న అందరికి కృతజ్ఞతలు. ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు.

నిర్మాత గ్రంధి త్రినాధ్ మాట్లాడుతూ... పాడేరు 12వ మైలు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్ , యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్ గా ఉంది, శ్రీ పాడేరు మొదకొండమ్మ తల్లి బ్లెస్సింగ్స్ మా పై ఎప్పుడూ ఇలానే ఉండాలని, ప్రేక్షకులు, మీడియా వారు మా సినిమాను తప్పకుండా పాజిటీవ్ గా రిసీవ్ చేసుకుంటారనే నమ్మకం ఉంది, ఇదివరకు మేము విడుదల చేసిన టీజర్, సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ లభించింది, సినిమా కూడా నచ్చుతుందని నమ్మకంగా ఉందన్నారు.ఈ చిత్రానికి ఎడిటర్ శివ శర్వాని అలాగే సినిమాటోగ్రఫీ జి. అమర్ అందిస్తున్నారు ఈ మూవీ చిత్ర టైటిల్ మరియు ఫస్ట్ లుక్ త్వరలో విడుదల కానున్నాయి. గడ్డం నవీన్, షేకింగ్ శేషు, ముకేష్ గుప్త, కె.ఏ.పాల్ రాము, సూర్య, సమీర్, చిట్టిబాబు, మురళి తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు.హైదరాబాద్, వైజాగ్ మరియు పాడేరు లో అధిక భాగం షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాకు పీఆర్ నేపధ్య సంగీతం అందించారు. నభ మాస్టర్ ఫైట్స్, కళాదర్ నృత్యాలు ఈ సినిమాకు అదనపు ఆకర్షణ కానున్నాయి.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756